RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 64 పేజీలు: 08 మంగళవారం19 ఆగస్టు 2025



# ఇదొక 'చెత్త' సర్కారు

ప్రజా గొంతుక డెస్క్ ఇదొక 'చెత్త' సర్కారు..!. రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయి. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి.' అని కేటీఆర్ పేర్కొన్నారు.'బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్లలో బిజీగా ఉన్నారు..!' అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు.

# నా ప్రాణాలు జగన్ కాపాడారు



ప్రజా గొంతుక డెస్క్ ఒకానొక సందర్భంలో తనకు ప్రాణాపాయం ఎదురైనప్పుడు.. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ కాపాడారని బండి సంజయ్ గుర్తు చేసుకున్నారు. వైయస్ జగన్ తనకు రక్షణగా నిలిచారని పేర్కొన్నారు. దానికి సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాలలో సంచలనంగా మారింది. అంతేకాదు వైసిపి అభిమానులకు కూడా ఆయుధం లాగా మారింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి జనసేన, టిడిపి తో కలిసి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పరచింది. అయితే బిజెపిలో ఉన్న సంజయ్ జగన్ తన ప్రాణాలు కాపాడాడని చెప్పడం విశేషం.

# నిరుపేద మహిళలకు రూ.11 వేలు

ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్లో ఈ పథకం ద్వారా నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా సాయం అందించనుంది. 11వేల రూపాయల వరకు సాయం అందించేందుకు నిర్ణయించింది. . ఈ డబ్బులతో పిల్లలకు పోషకాహారం సైతం అందించవచ్చు.






# అభివృద్ధి ప్రచారం బాధ్యత మీదే..

## సోషల్ మీడియా వారియర్లను ఆదుకుంటాం....

ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ ప్రభుత్వం కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలలో వందల కోట్ల రూపాయలతో చేస్తున్న అభివృద్ధి గురించి విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన బాధ్యత సోషల్ మీడియా వారియర్లదేనని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు.రెండు నియోజకవర్గాలలో దవాఖానలు, రోడ్లు, సాగు నీరు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, ఎత్తిపోతల పథకాలు తదితర అభివృద్ధి పనులపై ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్‌స్టా, వాట్సాప్‌లలో పోస్టులు పొందుపర్చి క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కలిగించే విధంగా సోషల్ మీడియా వారియర్లు కృషి చేయాలన్నారు. నిబద్ధతగా పనిచేసే సోషల్ మీడియా వారియర్లకు సంపూర్ణ గౌరవం, గుర్తింపుతోపాటు తగిన సాయం కూడా చేస్తామని భరోసా ఇచ్చారు.

# ఎన్డీఏ కూటమికి జగన్ సపోర్ట్!

ప్రజా గొంతుక డెస్క్ వైసీపీ అధినేత జగన్ ఎన్డీఏ కూటమి కి మద్దతు ప్రకటించారు.త్వరలో జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రాధాకృష్ణన్ కు సపోర్ట్ చేయనున్నట్లు తెలిపారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు సహకరించాలని ఈ రోజు ఉదయం జగన్కు కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఫోన్ చేశారు. రాధాకృష్ణన్ ఏకగ్రీవ ఎన్నికకు మద్దతు ఇవ్వాలని ఎన్డీఏ విజ్ఞప్తి చేశారు. దీంతో జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారు.వైసీపీకి లోక్ సభలో నలుగురు ఎంపీలు ఉన్నారు. రాజ్యసభలో ఏడుగురు సభ్యులు ఉన్నారు.పార్టీ పెట్టిన నాటి నుంచి వైసీపీ ఇటు ఎన్డీఏలోనూ.. ప్రతిపక్ష కూటమిలోనూ లేదు. అయితే.. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో కేంద్రంలో అధికారపార్టీలకు సపోర్ట్ చేస్తూ వస్తోంది. జగన్ కాంగ్రెస్ ను వీడి వైసీపీని పెట్టిన సమయంలోనూ రాష్ట్ర పతి ఎన్నికలు వచ్చాయి. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రణబ్ ముఖర్జీకి వైసీపీ మద్దతు తెలిపారు. ఆ తర్వాత రామ్ నాథ్ కోవింద్, ద్రౌపది ముర్ము విషయంలోనూ అధికార బీజేపీకి సపోర్ట్ చేసింది వైసీపీ. ఉప రాష్ట్రపతి ఎన్నికల విషయంలోనూ ఇదే వైఖరి అవలంభించింది. రాజ్యాంగ బద్ధ పదవులకు ఎన్నిక ఉండొద్దన్నది తమ పాలసీ అని చెప్పుకొచ్చింది.



RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం19 ఆగస్టు 2025

# నల్గొండ ఫోటో జర్నలిస్టులకు రాష్ట స్థాయి ఉత్తమ అవార్డులు

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్ :ఆగస్టు:18 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు పౌర సంబంధాల శాఖ హైదరాబాద్ వారు నిర్వహించిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన పోటీలో నల్గొండ జిల్లాకు చెందిన నలుగురు ఫోటో జర్నలిస్టులకు రైతు భరోసా రైతులకు బోనస్ ధర ఇందిరమ్మ ఇండ్లు చేయూత రాజీవ్ యువ వికాసం తెలంగాణలో ఉత్తమ వార్త చిత్రాలు ఫోటోగ్రఫీ పోటీలలో ముచ్చర్ల విజయ్ కుమార్ ముచ్చర్ల శ్రీనివాస్ కారింగు శ్రీనివాస్ కారింగు వెంకన్న అవార్డులు గెలుపు పొందారు. రాష్ట సమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు సిహెచ్ ప్రియాంక ఐఏఎస్ స్పెషల్ కమిషనర్ చేతులమీదుగా 19 తారీకు మంగళవారం నాడు గ్రీన్ పార్క్ హొటల్ హైదరాబాద్ లో అవార్డుతో పాటు నగదు పురస్కారాన్ని అందుకోనున్నారు.




# బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జయంతి సందర్భంగావారికిఘననివాళులు.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 18 ఆగస్టు 2025.పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం, తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు సర్వాయి పాపన్న.నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణం.సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గొప్పతనాన్ని స్మరించుకుంటూ తెలంగాణ తొలితరా బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగలాయి దౌర్జన్యాలను ఎదురించి, తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జయంతి సందర్భంగా ఆ మహనుభావున్ని సర్మించుకుంటున్నాము...??ఇట్లు మీ పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట మాజీ శాసన సభ్యులు.



# శాసనసభ్యులు,ఆత్మీయులు శ్రీ దొంతి మాధవ రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు - మొగిలి వెంకట్ రెడ్డి.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 18 ఆగస్టు 2025.వారు నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ,ఉన్నత పదవులు చేపట్టాలని, భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను...ఇ మీ మొగిలి వెంకట్ రెడ్డి..వరంగల్ జిల్లా కార్యదర్శి మరియు మండల వర్కింగ్ ప్రెసిడెంట్.



# భారీ వర్షాల దృష్టా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రజా గొంతుక//నర్సాపూర్ ఆగస్టు 18//రాష్ట్రంలో గత రెండు రోజుల గా కురుస్తున్న భారీ వర్షాల దృష్టా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో గత రెండురోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. భారీ వర్షాల కారణంగా అత్యవసరమైతేనే తప్ప బయటకు వెళ్ళవద్దన్నారు.ఆయా జిల్లాల్లో వాగులు, వంకలు,పొంగి పొర్లుతున్నాయనియని ,ఎవరు కూడా వాగులు,కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని ఆమె సూచించారు.కాగా నర్సాపూర్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారు ఇళ్లను ఖాళీ చేసి ప్రభుత్వ ఆఫీసుల లోనూ లేదా సంఘ భవనాలలో నో పునరావాసం పొందాలని తెలిపారు.ఏదైనా సమస్యలు ఉంటే అధికారులను సంప్రదించి వారి సూచనలను సలహాలను తీసుకోవాలని ఆమె కోరారు.ఇంకా రెండుమూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్ర జలందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.




# ఘనంగా సర్దార్ పాపన్న జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు మండలంలోని కొప్పోలు, మోసంగి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు అయితే గోని వెంకటేశం గౌడ్, పందుల రమేష్ గౌడ్ బోయపల్లి సైదులు గౌడ్ బలుగూరి లక్ష్మయ్య గౌడ్ అయితే గోని నారాయణ గౌడ్ లింగయ్య గౌడ్ బల్గూరి శంకర్ గౌడ్ మందాది సైదులు గౌడ్, బిక్షం గౌడ్, రామచంద్ర గౌడ్, అంజి గౌడ్,భాస్కర్, గణేష్,పాల్గొన్నారు



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ ఆగస్టు 18 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలె అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆసిం బేగం, సునవత్ శంకర్ , సునవత్ లక్ష్మణ్ నాయక్ లు గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి సోమవారం తన నివాసం వద్ద లక్ష యాభైవేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ...సిఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత అండగా మారిందన్నారు..ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు.ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా లు కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యానికి అయినా ఖర్చులు సిఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..



# ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సి.పి.రాధాకృష్ణన్ ఖరారు...

ప్రజా గొంతుక డెస్క్( ఆగస్టు 18 ):తమిళనాడు రాష్ట్ర బీజేపీ సీనియర్ నేత సి.పి.రాధాకృష్ణన్.సి.పి.రాధాకృష్ణన్ అభ్యర్థిత్వాన్ని ప్రకటించిన బీజేపీ అధ్యక్షుడు జేపీ.నడ్డా ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్గా ఉన్న సి.పి.రాధాకృష్ణన్.గతంలో ఝార్కండ్, తెలంగాణకు రాష్ట్రాలకు గవర్నర్గా పనిచేసిన సి.పి.రాధాకృష్ణన్.కోయంబత్తూర్ నుంచి రెండుసార్లు ఎంపీగా ఎన్నికైన సి.పి.రాధాకృష్ణన్ను దాదాపుగా ఉపరాష్ట్రపతిగా.. ఖరారు చేసినట్లు తెలుస్తోంది.





# షైన్ హై స్కూల్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ స్థానిక షైన్ హై స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పిల్లలు శ్రీకృష్ణ గోపిక వేషధారణతో అందరిని ఆకట్టుకున్నారు.పిల్లలు తమ ఆట పాటలతో అందరిని అలరించారు.అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు.పిల్లలు ఎంతో ఉత్సాహంతో ఉట్టి కొట్టే కార్యక్రమం లో పాల్గొన్నారు.పాఠశాల వాతావరణం అంత ఆట పాటలతో సంతోషంతో నిండిపోయింది.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్వార్ పాషా మాట్లాడుతూ కృష్ణుడి పుట్టినరోజు సందర్భంగా కృష్ణాష్టమి జరుపుకుంటారని శ్రీ కృష్ణుడు విష్ణువు యొక్క ఎనిమిదవ అవతారం అని అన్నారు.కృష్ణుడి యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ శ్రీ కృష్ణుడు గోపాలకుడిగా సోదరునిగా అసుర సంహారిగా ధర్మ సంరక్షకుడిగా ఎన్నో పాత్రలు లోక కళ్యాణం కోసం పోషించాడని అన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ అన్వార్ పాషా డైరెక్టర్ లాల్ మహమ్మద్ ప్రిన్సిపాల్ శ్వేత అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు ఉపాధ్యాయ బృందమ్ బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా రైతులకు కలుపు మొక్కల నివారణ పై అవగాహన.

కల్పిస్తున్న శాస్త్రవేత్త విద్యార్థులు: శివంపేట ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 18: మెదక్ జిల్లా. శివంపేట గ్రామంలో మహిళా రైతులకు కలుపు మొక్కల వల్ల కలిగే నష్టాలు:పంటకు కావలసిన నీరు, ఎరువులు, వెలుతురు కలుపు తీసుకుంటుంది.పంట దిగుబడి 20 నుంచి 50 శాతం వరకు తగ్గుతుంది. కలుపు వల్ల రోగాలు, కీటకాలు ఎక్కువ అవుతాయి.కోత, విత్తనాల నాణ్యత దెబ్బతింటుంది.కలుపు నియంత్రణ పద్ధతులు:యాంత్రిక పద్ధతులు (మెకానికల్ మేతోడ్స్)చేతితో పరకలు పీకడం.కులుపు, కలప, గరుగు వంటి పరికరాలతో కలుపు తీసేయడం.ట్రాక్టర్/పవర్ వీడర్తో భూమిని దున్నడం.సాంస్కృతిక పద్ధతులు (కల్చరల్ మేతోడ్స్)సరైన విత్తన పరిమాణం వాడడం.పంటల మార్పిడి (క్రాప్ రొటేషన్) చేయడం.సరైన నాటే దూరం ఉంచడం.మల్చింగ్ (ముల్చింగ్) ద్వారా కలుపు పెరగకుండా చూడటం.రసాయన పద్ధతులు (కెమికల్ మేతోడ్స్)సరకల నివారణకు హెర్బిసైడ్స్ వాడటం.ఉదా:ప్రీ-ఎమర్జెన్స్: బూతాచాలర్, పెండిమెతలిన్పోస్ట్-ఎమర్జెన్స్: 2,4-డీ, గ్లైఫోసేట్, అట్రాజినేజాగ్రత్త: సూచించిన మోతాదులో, సరైన సమయంలో మాత్రమే వాడాలి. జీవపద్ధతి (బయోలాజికల్ కంట్రోల్)పరకలను తినే కీటకాలు లేదా సూక్ష్మజీవులు వాడటం.ఉదా: నీటి హైసింత్ (వాటర్ హ్యాసింత్) నియంత్రణకు నీవెట్టిన బీట్ల్.ప్రధాన సూచనలు:పంట మొదటి 30%–%45 రోజులు కలుపు నియంత్రణ చాలా ముఖ్యం.పరకలు పెద్దవయ్యే లోపే తీసేయాలి.పంట, భూమి పరిస్థితుల ఆధారంగా విధానాలు కలిపి (ఇంటిగ్రాటెడ్ వీడ్ మేనేజ్మెంట్) వాడితే ఉత్తమ ఫలితం వస్తుంది.





# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు ఘనంగా

ప్రజా గొంతుక. కామారెడ్డి ప్రతినిధి కరుణాకర్. స్థానిక కామారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "సర్వాయి పాపన్న 1650లో వరంగల్ జిల్లా రఘునాథపాలెం మండలం, కిలాషాపూర్ గ్రామంలో జన్మించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి 1675లో సర్వాయిపేటలో రాజ్యం స్థాపించారు. గోల్కొండ కోటపై 12,000 మంది గెరిల్లా సైనికులతో దాడి చేసి, వరంగల్%-%భువనగిరి ప్రాంతాలను జయించారు. భువనగిరిని రాజధానిగా చేసుకొని 30 సంవత్సరాల పాటు పరిపాలించారు" అని వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర్ నాయక్, డిబిసిడిఓ సయ్యద్ రఫీక్, అసిస్టెంట్ బిసిడిఓ చక్రధర్, గౌడ సంఘం నాయకులు రాజా గౌడ్, పల్లె రమేశ్ గౌడ్, తిరుమల గౌడ్, బహుజన నాయకులు కొత్తపల్లి మల్లయ్య, శివరాములు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక//నర్సాపూర్ ఆగస్టు18// నర్సాపూర్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా నర్సాపూర్ పట్టణంలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి. ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ పేద బడుగు,బలహీన వర్గాల వారి సమానత్వం కోసం పోరాడిన మహా నీయుడని ,బడుగుల ను ఐక్యం చేసి ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసిన మహా వ్యక్తి అని కొనియాడారు.సర్దార్ సర్వాయి పాపన్న ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.పెత్తందారీ ఆధిపత్యాన్ని కి ఎదురొడ్డి పోరాడిన మహా వీరుడని ,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిత్యం కృషి చేసిన యోధుడన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్త,మాజీ ఎంపీ పి పి జ్యోతి సురేష్ నాయక్,లలిత,మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశం, యూత్ కాంగ్రెస్నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# గోల్కొండను కంపించిన సర్దార్ పాపన్న

బహుజన చక్రవర్తి సేవలు చిరస్మరణీయం : ఆనేగొని శ్రీకాంత్ గౌడ్




శంషాబాద్, ఆగస్టు 18 (ప్రజా గొంతుక): శంషాబాద్ మండలం పెద్దగోల్కొండ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామస్తులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగొని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి, పాలకుల నిరంకుశత్వాన్ని సవాలు చేసిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. కొద్దిపాటి సైన్యంతో గోల్కొండ కోట సహా తెలంగాణ ప్రాంతంలోని 32 కోటలను జయించి బహుజనులకే రాజ్యాధికారాన్ని అందించారు. ఆయనే భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి. పాపన్న గౌడ్ సేవలు, త్యాగాలు ఎప్పటికీ మర్చిపోలేనివి. ఆయన పోరాటం తరతరాలకు స్ఫూర్తి" అని పేర్కొన్నారు.జయంతి కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు యాదయ్య గౌడ్, శ్రీశైలం గౌడ్, వెంకటయ్య గౌడ్, నరసింహ గౌడ్, కుమార్ గౌడ్, సాత్విక్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మాజీ బార్ అసోసియేషన్

# అధ్యక్షుడు కుమారుడి వివాహం

ప్రముఖుల రద్దీతో వేడుక ఘనత  శంషాబాద్ క్లాసిక్ 3 కన్వెన్షన్ హాల్‌లో వైభవం



శంషాబాద్, ఆగస్టు 18(ప్రజా గొంతుక):షాద్‌నగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి కుమారుడు శ్రీమంత్ రెడ్డి %-% పావని రెడ్డి వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని క్లాసిక్ 3 కన్వెన్షన్ హాల్ ఈ ఘన వేడుకకు వేదికైంది. ప్రముఖుల హాజరుతో ప్రత్యేకత ఈ వేడుకకు పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, వివిధ వర్గాల నాయకులు హాజరయ్యారు.రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ ప్రవీణ్ గౌడ్, మాజీ సర్పంచ్ జగన్ గౌడ్, యూఎస్ పాండు, ఆర్. రవీందర్ గౌడ్ తదితరులు ఈ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యుల ఆహ్వానం ?పలువురు ప్రముఖులను పాలమూరు ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు స్వయంగా ఆహ్వానించారు. ఆయన ఆహ్వానం మేరకు ప్రజాప్రతినిధులు, నాయకులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుక ఘనతను మరింత పెంచారు.

# ఘనంగా దొంతి మాధవ రెడ్డి  జన్మదిన వేడుకలు.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 18 ఆగస్టు 2025. ముఖ్య అతిధిగా మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్.చెన్నారావుపేట మండల కేంద్రంలో ,ఈ రోజున ( సోమవారం , 18 ఆగస్టు 2025 ) నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ ఆధ్వర్యంలో, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ పాల్గొని కేక్ కట్ చేసి , ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం మండల కేంద్రంలో అన్న దాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాజీ అధ్యక్షుడు మాజీ ఎంపిపి మండల కమిటీ నాయకులు ,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు ,మహిళ విభాగం ఎస్సి సెల్, ఎస్టీ సెల్, బీసీ సెల్, మైనారిటీ సెల్ విభాగం నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భజరంగ్ కు జాతీయ గోల్డ్ మెడల్అవార్డు...




(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:18ఫోటో అకాడమీ ఆఫ్ ఇండియా,ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రియేటివిటీ కమిషన్ ఆధ్వర్యంలో ప్రపంచ గిరిజన ఉత్సవాలు 2025 సందర్భంగా నిర్వహించిన జాతీయ ఫోటోగ్రఫీ పోటీలలో తెలంగాణ నుంచి ఎంపికైన ఏకైక వ్యక్తి,నల్లగొండ జిల్లా సాక్షి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కంది భజరంగ్ ప్రసాద్ జాతీయ ఫోటోగ్రాఫి పోటీలలో ట్రైబల్ ట్రెడిషన్ ఫోటోకు పొందిన గోల్డ్ మెడల్ ను విజయవాడ మహాత్మా గాంధీ రోడ్ ఎంబివికే బాలోత్సవ్ భవన్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూక స్వామి బాలాజీ, ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు కొంపెల్లి సుందర్ ,అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ,మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు, ఆంధ్ర ఆంధ్ర ప్రదేశ్ సృజనాత్మకత సాంస్కృతిక సమితి డైరెక్టర్ ,సీఈవో  మల్లికార్జునరావు, ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ కౌన్సిల్ పౌండర్ చైర్మన్, సెక్రటరీ టి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# సర్దార్ సర్వాయి పాపన్నకు ఘనంగా నివాళులు....బీసీ జెఏసి కన్వీనర్ మారం శ్రీనివాస్



(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:18 నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి కార్యక్రమాన్ని పెద్ద శ్రీనివాస్ గౌడ్, గుండు శ్రీరాములు గౌడ్ అధ్యక్షతన జరిపించడంలో భాగంగా ఆహ్వానితులుగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళి యాదవ్ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా మాట్లాడుతూ అన్ని సామాజిక సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు  పాపన్న గురించి మాట్లాడుతూ 300 సంవత్సరాల క్రితమే దోపిడి వర్గాలను అణిచివేసి ఎదిరించి రాజ్యాన్ని స్థాపించారు అలాంటి మహానుభావులు అన్ని కులాలకు సంబంధించిన విగ్రహాలకు మిర్యాలగూడ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ పక్కన మహాత్మ జ్యోతిబా పూలే బీసీ భవనం లో  జయంతి వర్ధంతి కార్యక్రమాలు జరుపుతూ, మరియు అన్ని కులాలకు సంబంధించిన చరిత్ర గల మహానుభావుల  వారి కార్యక్రమంలో మిర్యాలగూడ బీసీ జేఏసీ పాల్గొంటుందని పత్రికా ద్వారా తెలియజేశారు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి  కార్యక్రమంలో భాగంగా, ఈశ్వరాచారి, మహేష్ గౌడ్, తోట వెంకటేశ్వర్లు, సామాజికవేత్త డాక్టర్ రాజు, బాసాని గిరి, ద్రైద సత్యం, దుర్గయ్య , రవి నాయక్, బడుగు బలహీన వర్గాల నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులు, తదితరులు ఘనంగా నివాళులర్పించారు..

## గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న

# విద్యార్థులకుఫ్రీకటింగ్ చెయ్యండి

కటింగ్ షాప్ యజమానులను కోరిన వరలక్ష్మి సాగర్.(ప్రజాగొంతుక.ప్రతినిది.బాలకృష్ణ) ఆగస్ట్:18:: దూల్మిట్ట న్యూస్::సిద్దిపేట జిల్లా, దూల్మిట్ట మండలం, జాలపల్లి గ్రామంలో



ఉన్నటువంటి, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫ్రీ గా కటింగ్ చెయ్యాలని, గ్రామ తాజా మాజీ సర్పంచ్ “చొప్పరి వరలక్ష్మి సాగర్”, సోమవారం నాడు, అదే గ్రామంలో నూతనంగా ఓపెన్ చేసినటువంటి “సాగర్ హెయిర్ కటింగ్” షాప్ యజమానులైన, గొల్లపల్లి బాలమల్లు మరియు గొల్లపల్లి ఐలయ్య లను కోరగా, వారు వారి కోరికను అంగీకరించి, జాలపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఫ్రీ గా హెయిర్ కటింగ్ చేస్తామని హామి ఇవ్వడం జరిగింది. అడగ్గానే కాదనకుండ అంగీకరించినందుకు, వరలక్ష్మి సాగర్, అట్టి షాప్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కరుణ తిరుపతి, గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ రాగుల సంపత్, మాజి డైరెక్టర్ నాగులపల్లి బాలయ్య, రైతు కోఆర్డినేట్ నర్మెట కాశి రాములు, మనోహర్, షాపు యొక్క యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ




ప్రజాగొంతుక (పాపన్నపేట,ఆగస్ట్ 18) సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. సోమవారం నార్సింగి గ్రామం లోని ఎల్లమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన విగ్రహన్ని మండల గౌడ సంఘం సభ్యులు ఆవిష్కరించారు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి సమాజానికి ఆయన చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. విగ్రహ దాత పిరంగి లావణ్య నారాయణ గౌడ్ ను శాలువాతో సంఘం సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు.

వెంకటాపురం ఆగస్టు 18 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్: ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, లో కథ కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాజేడు వెంకటాపురం గ్రామలు అతలాకుతలం అవుతున్నారు. నిన్న రాత్రి కురిసిన వర్షానికి గోదావరి నీటిమట్టం పెరిగింది మరియు వాగులు వంకలు నిండి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ వర్షానికి పాలెం ప్రాజెక్ట్ నిండడంతో నాలుగు గేట్లు ఎత్తి నీరుని దిగువకి విడుదల చేశారు వర్షాలు కారణంగా వెంకటాపురం చుట్టుపక్కల ప్రాంతాలు జలమయమయ్యాయి. వెంకటాపురం లోని బీసీ హాస్టల్ శిధిలావస్థకు చేరుకోవడంతో అందులో ఉండే పిల్లలు సిబ్బంది ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ ఉంటున్నారు. రాత్రి కురిసిన వర్షానికి ప్రహరీ గోడ కూలిపోయింది. కాక ఇకనైనా అధికారులు మేల్కొని శిథిలావస్థలో ఉన్న బిల్డింగును పడవేసి కొత్త నూతన బిల్డింగును కట్టించాలని ఐటీడీఏ,పీఓ గారిని మరియు డిస్టిక్ కలెక్టర్ గారిని ప్రజలు గ్రామస్తులు మరియు హాస్టల్ సిబ్బంది వేడుకుంటున్నారు .



వెంకటాపురం ఆగస్టు 18 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్: ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, శివాపురం వీధిలో, వర్షపు నీరు రోడ్డు మీద నిలిచి రాకపోకలు నిలిచిపోయాయి పాఠశాలకు వెళ్లే పిల్లలు వెళ్లడానికి దారి లేక ఇబ్బందులు పడుతున్నారు. వర్షపు నీరు నిలువ ఉండి దోమలు వల్ల విష జ్వరాలు ప్రబులుతున్నాయి. అధికారులకు ఎన్నిసార్లు మరపెట్టుకున్న స్పందించడం లేదు. గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రవీణ్ గారికి ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నను ఫలితం లేదు. మండల తాసిల్దార్ గారికి ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్న చూస్తాం చేస్తాం అధికారులు వచ్చి పరిష్కరిస్తారు అని చెప్తున్నారు.కానీ! ఆ నీరు,నిలవ, ఉండకుండ ఎలాంటి, చర్యలు తీసుకోవడం  లేదు దాదాపుగా ఈ సమస్య రెండు మూడు సంవత్సరాలనుండి వేధిస్తున్నది. వర్షం పడిందంటే ఆ రోడ్లు సముద్రాన్ని తలపిస్తున్నాయి. వాహనదారులకు ఆ నీళ్లలో వెళ్ళటానికి ప్రాణాంతకంగా మారింది. ఆ వీధిలో వాహనాలు రాకపోకలు లేకపోవడంతో ప్రజలు బిక్కు బిక్కు మంటూ అధికారుల కోసం సహాయం చేసే వారి  కోసం ఎదురుచూపులు చూస్తున్నారు వారి సమస్యలని  తక్షణమే పరిష్కరించాలని మండల తాసిల్దార్ గారిని డిమాండ్ చేశారు.





# సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయం..

గొప్ప వీరుడు సర్దార్ పాపన్న గౌడ్ ప్రజాగొంతుక (పాపన్నపేట ఆగస్టు 18)బహుజనుల హక్కుల కోసం పోరాడిన మహావీరుడు సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయమని పాపన్నపేట మండల గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలో పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని గౌడ సంఘం సభ్యులు అందరూ కలిసి ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా వెళ్లి నార్సింగ్ గ్రామంలో పాపన్న గౌడ్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళు లర్పించారు. అనంతరం మండల కేంద్రం పాపన్నపేటలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద పాపన్న గౌడ్ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి  నివాళులు అర్పించారు. అనంతరం నరేందర్ గౌడ్ మాట్లాడుతూ.. సర్వాయి పాపన్న మొగలులు, గోల్కొండ నవాబులను ఎదిరించి తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగురవేశారన్నారు. పాపన్న సాహస వీరుడు మాత్రమే కాదని, ఎంతోమంది పేదలకు ఆశ్రయం కల్పించారని కొనియాడారు. కార్యక్రమంలో గౌడజన హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, నాయకులు దున్న సాయి ప్రశాంత్ గౌడ్, ప్రసాద్, మహేష్, యూసఫ్పేట సాయి, సత్యాగౌడ్, బాలాగౌడ్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# విమర్శలకు గువ్వల స్థాయి సరిపోదు

కేసీఆర్, డాక్టర్ ప్రవీణ్ పై వ్యాఖ్యలు చౌకబారు %-% ఉద్యమ నేతల హెచ్చరిక ?శంషాబాద్, ఆగస్టు 19 (ప్రజా గొంతుక):బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు, అలాగే పార్టీ కీలక నాయకుడు, మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ గారిపై గువ్వల బాల్‌రాజ్ చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండనీయమని తెలంగాణ ఉద్యమ నేతలు మండిపడ్డారు.శంషాబాద్ షాపూర్‌లో భాజపా శిక్షణ తరగతుల్లో పాల్గొన్న సందర్భంలో గువ్వల చేసిన వ్యాఖ్యలు చౌకబారు రాజకీయాలకు నిదర్శనం అని వారు అన్నారు.ఉద్యమనేతలు రాచమల్ల జయసింహ, గుంటి చరణ్, చిన్నగండు రాజేందర్, రాచమల్ల రమేష్ లు మీడియాతో మాట్లాడుతూ “గువ్వలకు రాజకీయ బిక్ష పెట్టింది కేసీఆర్. అలాంటి నేత పైనే విమర్శించడం కృతఘ్నత. వేలాది పేద విద్యార్థుల జీవితాలను వెలిగించిన డాక్టర్ ప్రవీణ్ కుమార్‌ను విమర్శించే స్థాయి గువ్వలకు లేదు” అని ఘాటుగా వ్యాఖ్యానించారు.? లేనిపోని ఆరోపణలు చేస్తే మూల్యం ?డాక్టర్ ప్రవీణ్ కుమార్ పైన నిరాధార ఆరోపణలు చేస్తే గువ్వలు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సొంత ప్రయోజనాల కోసం మాత్రమే భాజపాలో చేరి చౌకబారు విమర్శలు చేయడం సిగ్గుచేటు అని మండిపడ్డారు.? జాతి పేరుతో ఎదిగి%ో% ఇప్పుడు వదిలేశారు ?“జాతి పేరుతో ఎదిగిన గువ్వలు%ో% అదే జాతిని, అదే పార్టీని వదిలి చివరికి ఒంటరిగా మిగిలిపోయారు. మోదీ మోచేతి నీళ్లు తాగేందుకే పార్టీ మారారు. గువ్వలకు సరైన గుణపాఠం తెలంగాణ ప్రజలే చెబుతారు” అని ఉద్యమ నేతలు గట్టిగా హెచ్చరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం19 ఆగస్టు 2025

# శాంతి కోసం 'నల్లగొండ'.. మానవత్వాన్ని చాటుతూ పాలస్తీనా సంఘీభావ ర్యాలీ..!

**ఇజ్రాయెల్ గాజాలో చేస్తున్న జాతి హనన చర్యలకు వ్యతిరేకంగా వేలాదిమంది తో ప్రదర్శన...(నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:18**




పాలస్తీనా లో చిన్నారుల భవితవ్యాన్ని చిదిమేస్తున్న ఇజ్రాయిల్ దురహంకార దాడుల్ని ఖండించాలి.ఇజ్రాయెల్ సైన్యాలు గాజాలో మానవతా సాయాన్ని కూడా అందకుండా చేస్తుంది.ఆహార పదార్థాలు, మందులు అందకుండా చేసి ఆకలి చావులకు కారణమౌతుంది.వేళల్లో చిన్నపిల్లలు, మహిళలను గాజా ప్రజలను ఇజ్రాయిల్ చంపి రాక్షస ఆనందం పొందుతుందివెంటనే ఇజ్రాయిల్ గాజా పై చేస్తున్న అరాచకాలను విరమింపజేయాలని డిమాండ్.నల్లగొండ పట్టణం మానవత్వాన్ని చాటుకుంది. ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ పాలస్తీనాకు మద్దతుగా సోమవారం చేపట్టిన ర్యాలీ కనీవినీ ఎరుగని రీతిలో సాగింది. కుల మతాలకు, పార్టీలకు అతీతంగా, ప్లకార్డులు, యుద్ధ మారణకాండ,పసికందులు, మహిళల మరణాలు, కండ్లకు కట్టేలా వేషధారణలతో సాగిన ప్రదర్శన ఆలోచింపజేసింది. విశ్వమానవ శ్రేయస్సు కోసం ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్య వాదులు, మేధావులు, విద్యార్థులు...కదం తొక్కారు. ప్రపంచ శాంతికి జై కొట్టారు..పాలస్తీనా సంఘీభావ కమిటీ పిలుపు మేరకు నల్లగొండ పట్టణంలో ఇజ్రాయెల్ గాజాలో చేస్తున్న జాతి హనన చర్యలకు వ్యతిరేకంగా వేలాదిమంది తో ప్రదర్శన నిరసన ర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల విద్యార్థులు , సిపిఎం , సిపిఐ, మాస్ లైన్, న్యూ డెమోక్రసీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ప్రదర్శనలో అగ్రభాగాన నిలిచారు. వివిధ మైనారిటీ సంస్థలకు చెందిన మహిళలు, యువకులు జాతీయ జెండాలు, పాలస్తీనా జెండాలతో సంఘీభావం ప్రదర్శిస్తూ 'సేవ్ గాజా' అనే నినాదంతో హోరెత్తించారు. వివిధ ప్రజా సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు పెద్ద ఎత్తున ఇజ్రాయెల్ యుద్ధోన్మాదాన్ని ఖండిస్తూ ర్యాలీలో నడిచారు. మార్చ్ ఫర్ హ్యూమానిటీ పేరుతో గాజాలో పాలస్తీనా జాతి హననానికి ఇజ్రాయెల్ చేస్తున్న దుశ్చర్యలను ఖండించారు.తొలుత పట్టణంలోని ప్రతిక్ జూనియర్ కాలేజ్ నుంచి ఇక్బాల్ మినార్, ప్రకాశం బజార్ మీదుగా క్లాక్ టవర్ వరకు ఇజ్రాయిల్ పై నిరసన వ్యక్తం చేస్తూ పాలసీనకు మద్దతుగా సంఘీభావం ర్యాలీ చేపట్టారు. ముఖ్యంగా ర్యాలీలో చిన్నారుల వేషధారణ గాజాలో చిన్నారుల మృతి కాండను తెలిపే విధంగా చిన్నారుల వేషధారణ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నల్లగొండ గడియారం సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సభలో నిర్వాహకులు ఉలేమాలు, మత పెద్దలు మాట్లాడుతూ... పాలస్తీనా, ఇజ్రాయెల్ ఘర్షణలకు కారణాలు ఏవైనా కావచ్చు. రెండు పక్షాలకూ తమవైన రాజకీయ కారణాలు ఏవైనా ఉండొచ్చు. చిన్నారులేం నేరం చేసారన్నది ప్రశ్న, మహిళలేం పాపం చేశారన్నది సందేహం, మనం అడుగుతుంది, అడగాల్సింది మానవత్వం గురించి,గాజా స్ట్రిప్ పై ఇజ్రాయెల్ దాడులు నిలువెత్తు మానవ హక్కుల ఉల్లంఘన, అక్షరాలా అన్యాయం. హింసకు పరాకాష్ఠ. ఈ దౌర్జన్యం వల్ల గాజాలో నీరు, విద్యుత్, ఆహారం, ఔషధాల కొరత తీవ్రమైందని, ఆసుపత్రులు, పాఠశాలలు ధ్వంసమయ్యాయని, పౌరులెందరో చనిపోయారని, పసి పిల్లలు మరణిస్తున్నారని, ఇప్పటి వరకు 18,500 పసి హత్యలు జరిగాయని, అనధికారిక లెక్క మొత్తం 40 వేల మంది చనిపోయారని, అధికారిక లెక్క నిజానికి గాజా స్ట్రిప్, పాలస్తీనాలోని ఒక చిన్న భూభాగం, దశాబ్దాలుగా ఇజ్రాయెల్ , పాలస్తీనా ఘర్షణలకు ఈ ప్రాంతం ప్రధాన కేంద్రం. 1948లో ఇజ్రాయెల్ స్థాపన తర్వాత, లక్షలాది పాలస్తీయన్లు గాజా, వెస్ట్ బ్యాంక్లకు వలస వెళ్లారని తెలిపారు. తమ తమ భూములను కోల్పోయారని ,ఆ తర్వాత 1967 యుద్ధంలో గాజా స్ట్రిప్, వెస్ట్ బ్యాంక్ లాంటి ప్రాంతాలను ఇజ్రాయెల్ ఆక్రమించిందని అన్నారు.అప్పటి నుంచి అక్కడి ప్రజలు నిరంతరం అక్రమ ఆక్రమణలు, ఆంక్షలు, దాడులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. 2005లో ఇజ్రాయెల్ గాజాకు పేరుకు స్వేచ్ఛ ఇచ్చినట్టే ఇచ్చి భూమి, సముద్రం, గగనతలంపై లెక్కలేనన్ని ఆంక్షలు విధించిందని తెలిపారు .అదే "విశ్వవ్యాప్త బ్లాకేడ్". పైగా గాజాలో ప్రజలే ఎంచుకున్న పాలకపక్షం హమాస్కు ఇజ్రాయెల్ తీవ్రవాద సంస్థ అని ముద్ర వేసిందని, ఈ ముద్రను హామాస్కు ఇతర అనేక అగ్ర రాజ్యాలు కూడా వేసాయని, ఈ నేపథ్యంలో హమాస్ 2023లో ఇజ్రాయెల్ పై దాడి చేసిందని, దానికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ గాజాపై బాంబులు కురిపించిందని అన్నారు. పాలస్తీనా లో చిన్నారుల భవితవ్యాన్ని చిదిమేస్తున్న ఇజ్రాయిల్ దురహంకార దాడుల్ని ఖండించాలని అన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం గా అమెరికా ఇజ్రాయిల్ కలసి గాజాను ఆక్రమించడానికి ప్రయత్నంలో భాగంగా ఈ యుద్ధం జరుగుతుందని యుద్ధం ప్రారంభమై రెండు సంవత్సరాలు కావస్తుందని, ఇప్పటికీ చిన్నారులు లక్ష్యంగా ప్రతి రోజు ఆకలి ఆశ చూపించి వాళ్లను కాల్చి చంపుతున్నారని ఇప్పటికి 80 వేల మందిని పొట్టలో పెట్టుకున్నారని, కేవలం అక్కడ ఉన్న ముడి సరుకుని దృష్టిలో పెట్టుకొని అమెరికా ఆడిస్తున్న నాటకం యుద్ధం చేయలేక ప్రపంచం అంతా కూడా ఖండిస్తున్నప్పుడు ఆకలి తీరుస్తామని, ఇతర దేశాలు ఇచ్చిన సామాగ్రి పంచుతామని ,వాళ్లని రప్పించి తుపాకులతో కాలుస్తున్నారని ,ఇది సిగ్గుచేట్టమైన విషయమని ప్రపంచ దేశాలని ముక్త ఖండంతో ఖండించాలని అన్నారు.అమెరికా అండతో ఇజ్రాయేల్ దాడులు చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం పాలస్తీన మీద జరుగుతున్న అరబ్ కంట్రీలు దాడులను ఖండించకపోవడం దారుణమని, ఇప్పటికైనా ఐక్యరాజ్య సమితి తీర్మానానికి కట్టుబడి ఇజ్రాయేల్ దాడులు ఆపాలని, పాలస్తీనాకు అన్నపాణియాలు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. నెతన్యాహుని యునైటెడ్ నేషన్స్ యుద్ధ నేరస్తునిగా ప్రకటించిందనీ, ఇజ్రాయెల్ సైన్యాలు గాజాలో మానవతా సాయాన్ని కూడా అందకుండా చేస్తుందనీ, ఆహార పదార్థాలు, మందులు అందకుండా చేసి ఆకలి చావులకు గురి చేస్తుందని వివరించారు. ఆసుపత్రులు, స్కూళ్ళు నివాస స్థలం పై బాంబులు కురిపించి వందలాది మంది డాక్టర్లను, వేలాది మంది పసి పిల్లలను చంపిన ఇజ్రాయెల్ చర్యలను ఖండించాలని అన్నారు. తక్షణమే యుద్ధాన్ని ఆపివేయాలని, గాజాలో ఆహార పదార్థాలు, మందులు, మానవతా సాయాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

## బహుజనుల ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అదనపు కలెక్టర్ నగేష్



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 18)సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అదనపు కలెక్టర్ నగేష్ పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు, గొప్ప బహుజన విప్లవకారుడు, ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ టెంపుల్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి అదనపు కలెక్టర్ నగేష్ , గౌడ సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల, మత, జాతి వర్గ విభేదాలు లేని సమాజం కోసం దాదాపు 350 ఏండ్ల కిందనే కృషి చేసిన బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, కొని ఆడారు.ఈ కార్యక్రమంలో ఏ బి సి డి ఓ గంగా కృష్ణ, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ గౌడ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు మెట్టు గంగారం, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ శ్రీనివాస్ ప్రణయ్ మహేందర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయ ప్రాంగణంలోకి వర్షపు నీరు .

**మండల మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆదేశాల అనుసారం, సహాయ చర్యలు చేపట్టిన తాజా మాజీ సర్పంచ్ పత్రాలు శ్రీనివాస్ గౌడ్. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 18:** మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని పురాతన శ్రీ కోదండ రామాలయం ఆలయ ప్రాంగణంలోకి భారీ వర్షాల కారణంగా వర్షపు నీరు చేరి శ్రీ కోదండ రాముని దర్శనానికై వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న మండల ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆదేశాల అనుసారం, గ్రామ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జెసిపి సహాయంతో వర్షపు నీరు ఆయా ప్రాంగణం నుండి బయటకు వెళ్లడానికి ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లను సోమవారం రోజున చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ రాజపేట పద్మా వెంకటేష్, మాజీ వార్డ్ సభ్యులు వంజరి కొండల్, పీఎంజి యువసేన సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.



ప్రజాగొంతుక. ప్రతినిధి కామారెడ్డి. కరుణాకర్ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి 69 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం పై విశ్వాసంతో ప్రజావాణి కార్యక్రమం ద్వారా తమ సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలు ఎంతో విశ్వాసంతో వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను అందజేస్తారని వాటిని ప్రతి ఒక్క శాఖ అధికారి ప్రత్యేకంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకొని రిపోర్ట్ ను కలెక్టరేట్ లో అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, కలెక్టరేట్ ఏఓ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకులను గడగడలాడించిన ధీరుడు



**సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఘనంగా నందిగామ, ఆగస్టు 18 (ప్రజా గొంతుక):**తెలుగు తొలి విప్లవ వీరుడు, బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో ఘనంగా నిర్వహించారు.గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బంటారం సుదర్శన్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ"పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వం అర్పించిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మనందరికీ ఆదర్శం. ఆయన నిరంకుశ పాలనను ఎదురొడ్డి సామాజిక సమానత్వం కోసం అలుపెరగని పోరాటం చేశారు. తెలంగాణలో పాపన్న పుట్టడం మన గర్వకారణం" అని అన్నారు.ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు, బీఆర్ఎస్ నేతలు, బీసీ నాయకులు పాల్గొని "జై సర్వాయి పాపన్న గౌడ్ %-% జై తెలంగాణ" అంటూ నినాదాలు చేశారు.కార్యక్రమంలో లక్ష్మయ్య, యాదయ్య, రాములు, కృష్ణయ్య, నరసింహ, కుమార్, వెంకటేష్, మహేష్, శ్రీధర్, రాజు, అంజయ్య, సత్తయ్య, భద్రయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**ప్రజాగొంతుక /కేసముద్రం/ ఆగస్టు /18** కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో సోమవారం సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం యాకాంతం గౌడ్, సర్దార్ పాపన్న గౌడ్ యొక్క త్యాగస్ఫూర్తి, పోరాట పటిమ, ప్రజల కోసం ఆయన చేసిన సేవలను విద్యార్థులకు సవివరంగా వివరించారు. పాపన్న గౌడ్ తెలంగాణ ప్రజల గర్వకారణమని, ఆయన ఆలోచనలు కొత్త తరాలకు ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని జయంతి వేడుకలకు ప్రత్యేకతను చేకూర్చారు.

## యూనియన్ అధ్యక్షుడుకి సన్మానం



**కూకట్ పల్లి ఆగస్టు 18 ( ప్రజా గొంతుక )** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ హెచ్.ఎ.ల్ కార్మికులకు సంబందించిన ఇన్సెంటివ్ మీటింగ్ కు అల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ హైదరాబాద్ డివిజన్ కన్వీనర్ కే. వేంకటాద్రి బెంగళూరు కార్పొరేట్ ఆఫీస్ లో జరిగిన సమావేశం లో పాల్గొని గత 12 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న మంత్లీ ఇన్సెంటివ్, క్యూ పి పి, అన్యువల్ ఇన్సెంటివ్ తదితర అంశాల పై యాజమాన్యంతో చర్చించి కార్మికులకు అనుకూలంగా యాజమాన్యాన్ని ఒప్పించి కార్మికులకు మేలు చేసినందుకు సోమవారం బాలానగర్ హెచ్ఎల్ పరిశ్రమలో ఉన్న యూనియన్ ఆఫీస్ లో జరిగిన సమావేశం లో వారికి శాలువాతో సన్మానించి పూల మాల వేసి కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్స్ గణేష్, కర్క నాగరాజు, అన్వర్, వైస్ ప్రెసిడెంట్స్ కుతడి కృష్ణా, ప్రభాకర్ రెడ్డి,అశోక్, అనిల్ రెడ్డి,నాగరాజు, రాంచందర్, బాబీ, జోగారావు, పురుషోత్తం, శ్రీధర్, వెంకటపతి, పోలేపల్లి శ్రీకాంత్, భాగ్య, మంజుల, నీలవేణి, భారతి, ప్రవీణ్,అబ్దుస్ షకూర్,సత్యనారాయణ,వెంకటేష్, నాగార్జున, శ్రీధర్, చక్రవర్తి, నవీన్, ముజీబ్, శ్రీనివాస్, రామారావు, సింహాచలం,రవి, సుధీర్,యశ్వంత్,సురేష్, రమేష్, రమణ,కృష్ణబాబు,సూర్య ప్రకాష్, వేణుగోపాల్ రెడ్డి, సుందర్ రాజు , షాబుద్దీన్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ బడుగు,బలహీనవర్గాలను ఏకంచేసి తనకున్న కొద్దిపాటి సైన్యంతో,ఆయుధసంపత్తితో గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోటలను జయించి,బడుగు బలహీనర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా ఆ మహానుభావుడికి ఘన నివాళులు అర్పిస్తు చౌటుప్పల్ గౌడ్ సంఘం ఆధ్వర్యంలో చౌటుప్పల్ తంగడపల్లి రోడ్డు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చౌక్ దగ్గర ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ గౌడ్ సంఘం అధ్యక్షుడు చింతకింది అంజయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి తోర్పునూరి వెంకటేష్ గౌడ్ గౌడ సంఘం నాయకులు పబ్బు రాజుగౌడ్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ పెద్ద గౌడ్ తోర్పునూరి మల్లేష్ గౌడ్ గిర్కాటి నిరంజన్ గౌడ్ ఉడుగు శ్రీనివాస్ గౌడ్ చెవగొని వెంకటేష్ గౌడ్ ఉడుగు మల్లేష్ గౌడ్ బొంగు జంగయ్య గౌడ్ బత్తుల విప్లవ్ గౌడ్ మునుకుంట్ల సత్యనారాయణ సందగల్ల సతీష్ గౌడ్ సుర్వి నరసింహ గౌడ్ బోడిగే బాలకృష్ణ ఉప్పగుల రమేష్ గౌడ్ తోర్పునూరి బాబు గౌడ్ కాసుల వెంకటేష్ గౌడ్ ఉడుగు ఇస్తారి గౌడ్ వర్కాల ఇస్తారి మునుకుంట్ల జంగయ్య గౌడ్ తోర్పునూరి శ్రీను గౌడ్ వర్కాల రవి గౌడ్ చెర్కు లింగస్వామి గౌడ్ మరియు యువజన సంఘం నాయకులు ఉప్పగుల నాగరాజు గౌడ్ తోర్పునూరి లింగస్వామి గౌడ్ చెవగొని మహేష్ గౌడ్ మామిడి శివకుమార్ గౌడ్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ ఉడుగు నరసింహ గౌడ్ పాల్సం కిరణ్ గౌడ్ సూర్వీ బాలరాజు గౌడ్ వరగంటి భాను గౌడ్ కొయ్యాడ మహేష్ గౌడ్ కొనూరి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 18/ కొత్తగూడెం :ఏరియాలోని రుద్రంపూర్‌లోని ఎం.వి.టి.సి.లో ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్లకు స్ట్రక్చర్ ట్రైనింగ్ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ప్రారంభించారు. ఈ శిక్షణ 12 రోజుల పాటు, అంటే ఆగస్టు 18 నుండి 30 వరకు జరుగుతుంది.ఈ సందర్భంగా జి.ఎం. మాట్లాడుతూ, ఈ శిక్షణను ఉపయోగించుకుని ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్లు సున్నా ప్రమాదాలతో బొగ్గు ఉత్పత్తిని సాధించాలని ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియా 103% బొగ్గు ఉత్పత్తిని సాధించిందని, ఈ ఘనతలో సూపర్‌వైజర్ల కృషి ఎంతో ఉందని ఆయన అభినందించారు. మిగిలిన నెలల్లో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి, ఉత్పత్తి లక్ష్యాలను పూర్తి చేయాలని కోరారు.ముఖ్యంగా, ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్లు సేఫ్టీ ఆపరేటింగ్ ప్రొసీజర్ మరియు కోడ్ ఆఫ్ ప్రాక్టీస్ లను తప్పనిసరిగా పాటించాలని, అలాగే తమతో పనిచేసే ప్రతి ఉద్యోగికి కూడా రక్షణ నియమాలను తెలియజేసి, వారు కూడా వాటిని పాటించేలా చూడాలని ఆయన సూచించారు. ప్రమాదాలు లేకుండా బొగ్గు ఉత్పత్తి, రవాణా జరిగేలా సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జి.ఎం.తో పాటు ఎస్.ఓ. టూ జి.ఎం. జి.వి. కోటిరెడ్డి, ఎ.ఐ.టి.యు.సి. వైస్ ప్రెసిడెంట్ కె. రాములు, ఐ.ఎన్.టి.యు.సి. వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, డి.జి.ఎం. (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఇంచార్జ్ ఏరియా ఇంజినీర్ ఐ.వి.ఎస్.బి. లక్ష్మణ మూర్తి, ఎం.వి.టి.సి. మేనేజర్ జి. లక్ష్మణ్, ఎం.వి.టి.సి. సిబ్బంది, మరియు శిక్షణకు హాజరైన సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.




## నందికొండ మున్సిపాలిటీ ఆరవ వార్డులో

# ఘనంగా వనబోజనాల పండగ

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:18నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నందికొండ మున్సిపాలిటీ ఆరో వార్డుకు చెందిన, నందికొండ కాలనీ వాస్తవుల ఆధ్వర్యంలో, శ్రావణ మాసం, వనభోజనాల, పండుగను ఘనంగా నిర్వహించారు, మహిళలు, అమ్మవారికి,బోనాలు సమర్పించి, కోడిపుంజులు, యాటపోతులతో, డప్పు వాయిద్యాలతో, అమ్మవారికి మొక్కులు, తీర్చుకున్నారు, సకాలంలో వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని, అందరూ కూడా అష్ట ఐశ్వర్య ఆరోగ్య సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో, నందికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్, చిన్న గురవయ్య, ముసలయ్య, కనకయ్య, ప్రసాదు, నరేష్, నాగార్జున, నాగరాజు, ఏడుకొండలు,ముత్తయ్య,యాకోబు, సైదులు, విష్ణు, మురళి, మహిళలు,తదితరులు పాల్గొని పండగ ఘనంగా నిర్వహించారు,

# మా స్కూల్ రోడ్డు నిర్మించండి సారు..

మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన 4వ తరగతి విద్యార్థి- జి రోహిత్(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్ :ఆగస్టు:18 నందికొండ మున్సిపాలిటీ 4వ వార్డు ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ రోడ్డు కంకర తేలి గుంతలు పడి అస్తవ్యస్తంగా ఉందని కావున కొత్త సిసి రోడ్డు నిర్మించాలంటూ ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ లొ 4వ తరగతి చదువుతున్న విద్యార్థి గొట్టిముక్కల రోహిత్ నందికొండ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశాడు. వివరాల్లోకి వెళితే నందికొండ మున్సిపాలిటీ 4వ వార్డు ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ రోడ్డు కంకర తేలి గుంతలు పడి అస్తవ్యస్తంగా మారింది, వర్షాకాలంలో నీరు గుంతల్లో చేరి విద్యార్థులు స్కూలుకు వెళ్లడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు, ద్విచక్ర వాహనదారులు వెళ్లేటప్పుడు గుంతల్లో ఉన్న వర్షపు నీరు తమ స్కూల్ డ్రెస్సులపై, పుస్తకాలు మరియు ఒంటిపై పడి తాము అసహనానికి, అనారోగ్యానికి గురవుతున్నామని, తడిచిన బట్టలతో స్కూలుకు వెళ్లలేని పరిస్థితిలో ఉన్నామని, గుంతలలో నిలిచి ఉన్న నీరు వల్ల దోమలు చేరి సీజనల్ వ్యాధులకు తరచూ గురవుతున్నామని, కావున తమ బాధలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే



సిసి రోడ్డును నిర్మించాలని నందికొండ మున్సిపాలిటీ 2వ వార్డుకు చెందిన గొట్టిముక్కల రోహిత్ తండ్రి పేరు జి శివశంకరాచారి, వినూత్నంగా ఆలోచించి తన తండ్రి సహకారంతో నందికొండ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.

# ప్రజలకు భద్రతేదీ?

**ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 18/ చుంచుపల్లి :**



సింగరేణి బొగ్గు గని ప్రాంతాలైన రుద్రంపూర్, గౌతమ్ పూర్, పెనగడప, ధన్‌బాద్‌తో పాటు కార్పొరేట్ పరిధిలోని కొత్తగూడెం, రామవరం ప్రాంతాల్లో ప్రజలు భయంతో బతుకుతున్నారు. ఒకప్పుడు నిర్భయంగా నడిచి వెళ్ళిన రోడ్లపై ఇప్పుడు అడుగు పెట్టాలంటేనే ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. వీధి కుక్కలు, పశువులు, కోతుల బెడద తీవ్ర స్థాయిలో పెరిగి ప్రజల సాధారణ జీవనానికి అడ్డుకట్ట వేస్తున్నాయి.వీధి కుక్కల దాడి: ఆసుపత్రి పాలవుతున్న అమాయక ప్రజలు ఈ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా పిచ్చి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. కొన్ని కుక్కలకు జబ్బు చేసి, శరీరంపై పుండ్లు ఏర్పడి అత్యంత భయంకరంగా మారాయి. వాటి యజమానులు వదిలేయడంతో, అవి వీధుల్లో తిరుగుతూ ఉన్నాయి. అంతేకాకుండా, దిక్కుమొక్క లేని ఊర కుక్కలు గుంపులు గుంపులుగా రోడ్లపై సంచరిస్తున్నాయి. ఈ కుక్కలు నడిచి వెళ్తున్న అమాయక ప్రజలపై ఒక్కసారిగా దాడి చేసి తీవ్ర గాయాలు చేస్తున్నాయి. చాలామంది ఈ దాడుల వల్ల ఆసుపత్రి పాలై వైద్యం చేయించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఒకప్పుడు కేవలం రాత్రి పూట మాత్రమే కనిపించే ఈ బెడద ఇప్పుడు పగలు, రాత్రి అనే తేడా లేకుండా ప్రజలను భయపెడుతోంది.రోడ్లపై పశు వులు:ప్రమాదాలు తప్పడం లేదు ఒకవైపు కుక్కల బెడద ఉంటే, మరోవైపు నిర్లక్ష్యంగా రోడ్లపై తిరుగుతున్న పశువులు వాహనదారులకు పెద్ద సమస్యగా మారాయి. రద్దీగా ఉండే రోడ్ల మీద పశువులు గుంపులుగా పడుకొని ఉండటంతో వాహనదారులు వాటిని తప్పించలేక ప్రమాదాలకు గురవుతున్నారు. ఇవి కేవలం ప్రమాదాలకే కాదు, ట్రాఫిక్ జామ్‌లకు కూడా కారణమవుతున్నాయి. వీటిని రోడ్లపై నుంచి తొలగించే నాథుడే లేకపోవడంతో పరిస్థితి మరింత దిగజారింది. ఈ పశువులను తొలగించాల్సిన బాధ్యత ఎవరిదో తెలియని పరిస్థితి నెలకొంది.కోతుల విలయం: ఇళ్లల్లోనూ ప్రశాంతత లేదువీధి కుక్కలు, పశువుల బెడదతో పాటు కోతుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లు, భవనాలపై చేరి బీభత్సం సృష్టిస్తూ, కిటికీలు, వస్తువులు ధ్వంసం చేస్తున్నాయి. భయపడి వాటిని తరిమేయడానికి బయటికి వస్తే మీద పడి కరుస్తూ గాయాలు చేస్తున్నాయి. ఇవి కేవలం వస్తువులకే కాదు, మనుషులకు కూడా ముప్పుగా మారాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో మనుషులు ఇళ్లను వదిలి పారిపోయే రోజులు వస్తాయేమోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల వినతి: అధికారులు తక్షణమే స్పందించాలిఈ పరిస్థితులను చక్కదిద్దేందుకు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. వీధి కుక్కల సంఖ్యను నియంత్రించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి. వీధి కుక్కల దాడులకు గురైన వారికి తక్షణ వైద్య సహాయం అందించే ఏర్పాటు చేయాలి. రోడ్లపై తిరిగే పశువులను తరలించి, వాటి యజమానులపై తగిన చర్యలు తీసుకోవాలి. అదే విధంగా, కోతుల బెడదను నివారించడానికి శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలి. ప్రజల భద్రతకు భరోసా కల్పించడం ప్రభుత్వాల, అధికారుల ప్రధాన బాధ్యత. ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా అధికారులు వెంటనే స్పందించి, తగిన చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు గట్టిగా కోరుతున్నారు.




## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ

# వీరత్వానికి, పరక్రమానికి ప్రతీక

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజా గొంతుక( మెదక్ ప్రతినిధి ఆగస్టు18) సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీకని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి 375వ జయంతోత్సవ వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అన్ని వర్గాలను కలుపుకొని అప్పటి నియంతృత్వ, నిరంకుశ శక్తులకు వ్యతిరేకంగా పాపన్న గౌడ్ పోరాడారని గుర్తు చేశారు. పాపన్న జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, మహనీయులు స్ఫూర్తిగా తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు.వేడుకలలో బీసీడీవో గంగా కృష్ణ,జిల్లా గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ గౌడ్ కమ్యూనిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సిద్ధులు గుట్ట జాతర

సిద్దేశ్వర స్వామివారి మహోత్సవంలో ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ ప్రజా గొంతుక/శంషాబాద్ రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని సిద్దులు గుట్ట శ్రీ శ్రీ శ్రీ వెండికొండ సిద్దేశ్వర స్వామి జాతర అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.జాతర సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ స్వామివారికి అభిషేకం చేసి, అన్నదానంలో భాగమయ్యారు. ఈ



సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గణేష్ గుప్త, మాజీ చైర్మన్ గూడాల వెంకటేష్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ తదితరులు హాజరై భక్తులతో కలిసి దర్శనం చేశారు.దేవస్థాన కమిటీ చైర్మన్ మడపతి నరేందర్ ఎమ్మెల్యేకు తీర్థప్రసాదం అందజేసి, షాలువాతో సత్కరించారు. "ప్రతి ఏడాది జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలకు శాంతి, సుఖసంతోషాలు కలగాలి" అని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ సిద్దులు గుట్ట జాతర ఆధ్యాత్మిక శక్తికి ప్రతీక. భక్తుల ఉత్సాహం ఆనందకరం. దేవాలయం అభివృద్ధికి ప్రభుత్వం తరపున సహకారం అందిస్తాం" అన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామ పరిధిలో శ్రీ కంఠమహేశ్వర గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ కంఠమహేశ్వర గౌడ సంఘ అధ్యక్షులు శ్రీ మారగోని అశోక్ గౌడ్



మాట్లాడుతూ."బడుగు బలహీన వర్గాలపై జరుగుతున్న దౌర్జన్యానికి భూస్వాములు, పెత్తందార్లకు వ్యతిరేకంగా గోల్కొండ కూతుబ్ షాహీల తో పోరాడి కోటను స్వాధీనం చేసుకొని పరిపాలించిన వీరుడు సర్దార్ పాపన్న అన్నారు. మొగల్ చక్రవర్తులపై దండెత్తిన మొదటి తెలంగాణ పోరుబిడ్డ, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడిన వ్యక్తిగా కీర్తించారు, రకరకాల భూమి పన్నులకు వ్యతిరేకంగా పోరాడి, భూస్వాముల వంచనతో ప్రాణం త్యాగం చేసిన ధీరుడు అని చరిత్ర లిఖించని మహనీయుడు కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ భవాని,మాజీ సర్పంచ్ ఇందిరా-సత్తిరెడ్డి, మారగోని అండాలు, మారగోని పద్మ,కొత్త శ్రీశైలం, పాండు రెడ్డి , సురకంటి నాగరాజు రెడ్డి, బాలగోని నరసింహ, శ్రీశైలం, కొత్త పర్వతాలు, మారగోని దేవేందర్, మల్లేశం, శ్రీను, రాజేష్, శంకరయ్య, పల్సం అంజయ్య, డోనూరి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం19 ఆగస్టు 2025



# రామవరం గోధుమ వాగు బ్రిడ్జి - ప్రజల సహనానికి పరీక్ష

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 18/ భద్రాద్రి కొత్తగూడెం :పట్టణంలోని రామవరం గోధుమ వాగు బ్రిడ్జి పరిస్థితి ప్రజల సహనానికి పరీక్ష పెడుతోంది. గత కొన్నేళ్లుగా బ్రిడ్జిపై రోడ్డు గుంతలమయంగా మారి, ప్రయాణికులకు నరకం చూపిస్తోంది. వర్షాకాలం వస్తే ఆ గుంతలు చిన్న చెరువులను తలపిస్తున్నాయి. ఏటా ఇదే కథ. మరమ్మతులు పేరుతో అధికారులు చేసే తాత్కాలిక పనులు వర్షానికి కొట్టుకుపోయి పరిస్థితి మళ్లీ మొదటికి వస్తోంది.స్థానిక ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదేశాలను సైతం అధికారులు లెక్క చేయడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రతిరోజూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ బ్రిడ్జిపై ప్రయాణమంటే ప్రాణాలతో చెలగాటమేనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులకు ప్రజల నుండి సవాల్ప్రమాదాలు జరగకముందే అధికారులు మేల్కొని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కేవలం తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకోవడం కాకుండా, బ్రిడ్జి రోడ్డుకు పటిష్టమైన నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. ప్రజల భద్రతను నిర్లక్ష్యం చేయడం ఏ మాత్రం సరికాదని, దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులకు ప్రజలు సవాల్ విసురుతున్నారు. కొత్తగూడెం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే హక్కు ఎవరికీ లేదని, ఈ సమస్యపై వెంటనే స్పందించి, శాశ్వత పరిష్కారాన్ని చూపించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించకపోతే, ప్రజలు తమ నిరసనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# విజ్ఞానాన్ని ఇచ్చే పుస్తకాలే నిజమైన స్నేహితులు

చౌటుప్పల్ పురపాలిక కమిషనర్ గుత్తా వెంకట్ రామ్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండల కేంద్రంలో సంచార పుస్తకాలయాన్నీ ప్రారంబించిన చౌటుప్పల్ పురపాలిక కమిషనర్ గుత్తా వెంకట్ రామ్ రెడ్డి.చౌటుప్పల్ లో సంచార పుస్తకాలయాన్ని ప్రారంభించి పుస్తకాలను పరిశీలించారు.విజ్ఞానాన్ని, వినోదాన్ని అందించే పుస్తకాలు నిజమైన స్నేహితులని ఆయన అన్నారు.చౌటుప్పల్ లోని ఆర్టీసీ బస్ స్టేషన్ ఎదుట ఏర్పాటు చేసిన నవ చేతన సంచార పుస్తకాలయాన్ని ఆయన సోమవారం ప్రారంభించి మాట్లాడుతూ ఎంతోమంది



మేధావులు, నిపుణులు తమ మేధస్సును మధనం చేసి రచించిన పుస్తకాలను చదవడం వల్ల విజ్ఞానం, విషయ పరిజ్ఞానం పెరుగుతుందని తెలిపారు. పుస్తక పఠనం మంచి అలవాటని, నిత్యం పుస్తకాలను కొంతసేపైనా చదవడం వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని ఒక మంచి మేధావితో, మిత్రునితో మాట్లాడిన అనుభవం లభిస్తుందని అన్నారు. పిల్లలను సెల్ ఫోన్ కు బానిసలు కాకుండా అడ్డుకట్ట వేసి మంచి పుస్తకాలను చదివే అలవాటు చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. పిల్లలకు వినోదాన్ని, విజ్ఞానాన్ని, యువతకు ఆత్మ విశ్వాసాన్ని, పెద్దలకు ఆధ్యాత్మికతను, ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, మహిళలకు ఉపయోగపడే రకరకాల పుస్తకాలు ఒక చోట లభించే సంచార పుస్తకాలయాన్ని ప్రజల ముంగిట్లోకి తెచ్చినందుకు అభినందించారు. సంచార పుస్తకాలయం ఇన్చార్జి తలారి లక్ష్మయ్య, సిబ్బంది ప్రభాకర్, యాదయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు గాలయ్య, పురపాలిక కమిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, నాయకులు టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్, బోయ మంకులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన రాష్ట్ర మంత్రిదామోదర రాజనర్సింహ

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 18: మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిలుట్ల గ్రామంలో సోమవారం రోజున బొమ్మిడాల శంకర్ నూతన గృహప్రవేశం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ పెద్దలు దామోదర్



రాజనర్సింహ,మరియు నర్సాపూర్ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,మాజీ శాసనసభ్యులు మదన్ రెడ్డి,గ్రంధాలయచైర్మన్ సువాసిని రెడ్డి,మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, మాజీ జడ్పీటీసీ లక్ష్మీకాంతం , వెంకట్రాం రెడ్డి , కరుణాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కమలా పుల్ సింగ్ ,పిల్లుట్ల మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి , సుధీర్ రెడ్డి ,మరియు పిల్లుట్ల గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవ రెడ్డి,మరియు పిల్లుట్ల యువనాయకులు చంద్రశేఖర్ రెడ్డి , బుర్ర మురళి గౌడ్, కరుణాకర్ రెడ్డి, పెద్దపులి సతీష్ , పిల్లి మధు , దినేష్ రెడ్డి,బాసంపల్లి నరసింహులు , గాండ్ల ఆంజనేయులు , గోల్ల స్వామి , పిల్లి సుధాకర్ , తలారి హనుమంతు,గుల్లయిగారి రవి,కమ్మరి వినయ్, మస్కూర్ కన్నయ్య , బుర్ర వినయ్ గౌడ్, కమ్మరి శివశంకర్, అందే నర్సింల్లు, సంగ్ర విష్ణు, బండారి శ్రీకాంత్, పిల్లి ప్రవీణ్ ,భావీణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



# బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి మక్తల్:-ఆగస్టు 18 నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ఉట్కూర్ . మండలంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గౌతమ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న సేవలు భారతదేశం మరువలేనివి కుల,మత వర్గాల తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయాలని 17వ శతాబ్దంలోనే బహుజనులంతా ఏకం అయితే రాజ్యాధికారం సాధించవచ్చు అన్న సామాజిక బహుజన విప్లవకారుడు సర్దార్ పాపన్న గౌడ్ తొలి బహుజన రాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. మహాత్మా జ్యోతిరావు పూలే కంటే ముందే సామాజిక న్యాయం అమలు చేసిన గొప్ప సామాజిక విప్లవకారుడు. రాచరికపు వ్యవస్థ నీడలో అగ్రకులాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా, జమీందార్లు, జాగీర్దాల అరాచకాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన వీరుడతను. ఖిలాషాపూర్‌ను కేంద్రంగా చేసుకొని మొఘలుల ఆధిపత్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. పాపన్న జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్ లో జన్మించాడు (1650–1709) నాసగోని ధర్మన్న, సర్వమ్మల కుమారుడు. తండ్రి చిన్నతనంలోనే చనిపోతే అన్నితానై పెంచింది తల్లి సర్వమ్మ అని మరోసారి గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో తరుణ్,రాజు, నరేష్,అనసూయ,లక్ష్మి, బాలరాజు,అనంతమ్మ,నరేష్, ఎల్లమ్మ,చరణ్,శరత్ అంబేద్కర్ మరియు తదితరులు పాల్గొన్నారు.




# ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం

ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం : కలెక్టర్ నారాయణరెడ్డి రంగారెడ్డి, ఆగస్టు 18 (ప్రజా గొంతుక):రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలని తీసుకున్న నిర్ణయం హర్షణీయమని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన పాపన్నగౌడ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,సర్దార్ పాపన్నగౌడ్ గౌడ వృత్తిని కొనసాగిస్తూ భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసి బహుజన రాజ్యం నిర్మించారని పేర్కొన్నారు. కులమత భేదాలు లేకుండా ప్రజలకు సమానాధికారాలు కల్పించేందుకు కృషి చేయడం ఆయన విశిష్టత అని అన్నారు.బీసీ విద్యార్థుల నైపుణ్యం పెంపు కోసం ప్రత్యేక శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తామని, హాస్టల్ సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, డీఆర్ఓ సంగీత, బీసీ సంక్షేమ అధికారి కేశూరాం, బీసీ ఫ్రంట్ నాయకులు మల్లేష్ యాదవ్, సుధాకర్ గౌడ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ సేవలకు ప్రశంసా పత్రం

ప్రజాగొంతుక (పాపన్నపేట ఆగస్టు 18) తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ చేతులు మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న స్టాఫ్ మొహమ్మద్ హాశం విధి నిర్వహణలో అంకితభావంతో అత్యుత్తమ సేవలందించిన తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పాపన్నపేట శాఖ స్టాఫ్ మమ్మద్ హాశం కు రీజినల్ మేనేజర్ ఉదయ్ కుమార్ చేతులమీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు



అవార్డు అందుకున్న హాశం కు బ్యాంకు మేనేజర్ వేద కుమార్ మరియు సిబ్బంది అభినందించారు.

# ఉమ్మడి నల్గొండ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఎన్నిక..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు. ఉమ్మడి నల్గొండ జిల్లా ఖో ఖో అసోసియేషన్ కమిటీ ని భువనగిరిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షునిగా బి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నాతి కృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పందుల రమేష్, మరో 20 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు




# భారీ వర్షాలతో రోడ్డుకు రంధ్రం..

వెంటనే రోడ్డుకు మరమత్తులు చేపట్టాలని ఏఈకి సూచనలు.రోడ్డును పరిశీలించిన మార్కెట్ చైర్మన్ చైర్మన్ బిఎస్. ఆంజనేయులు.కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం అల్లాపూర్ రోడ్డు భారీ వర్షాలతో పాడైపోయి భారీ రంధ్రం ఏర్పడింది.వెంటనే విషయం తెలుసుకున్న మార్కెట్ చైర్మన్ చైర్మన్ బిఎస్.ఆంజనేయులు వెళ్లి రోడ్డును



పరిశీలించినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోడ్డు పైన ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే రోడ్డుకు మరమత్తులు చేపట్టాలని ఏఈ మణికుమార్,స్థానిక కార్యదర్శి మైమున బేగం కు సూచించారు.అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ఫోన్ ద్వారా విషయం వివరించడం జరిగింది.వెంటనే ఎమ్మెల్యే తక్షణం రోడ్డు మరమ్మతుల కొరకై అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గోపాల్,సతీష్,కృష్ణ, గ్రామస్తులు,ఉన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి

జిల్లా అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్ వనపర్తి జిల్లా (ప్రజా గొంతుక) ఆగస్టు 18 ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ,



ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 22 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, టీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వాసవి మెటర్నిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని విద్యానగర్ లో అధునాతనంగా నిర్మించిన సొంత భవనంలో నెలకొల్పినవాసవి మెటర్నిటీ హాస్పిటల్. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. తక్కువ కాలములో మెరుగైన సేవలు అందించి ఆదరణ పొందిన స్త్రీవైద్య నిపుణురాలు ఎస్ ఉమామహేశ్వరిదేవి అని చైర్మన్ అభినందించారు.మరింత మెరుగైన సేవలను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఎండి వర్కాల బాలసుబ్రమణ్యం,ప్రముఖ స్త్రీవైద్యనిపుణురాలు డాక్టర్ సురపల్లి ఉమామహేశ్వరీ, రామాలయ చైర్మన్ బొబ్బిల్లా మురళి, డాక్టర్స్ వి పాండురంగం,శ్రీనివాస్ ప్రసాద్,వీరన్న,వెంకటేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల యేసు, చింతల సాయిలు,సిలివేరు శ్రీశైలం,ఎమ్ డి ఎజాజ్, చింతల సుధాకర్ రెడ్డి, లైన్స్ క్లబ్ మాజీ చైర్మన్ శ్రీనివాస చారి,పట్టణ ప్రముకులు వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల సాధనకు కృషి చేయాలని

అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్ వనపర్తి జిల్లా ( ప్రజా గొంతుక) ఆగస్టు 18 బహుజనుల హక్కులకై పోరాడిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల సాధనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్ అన్నారు. సర్వాయి పాపన్న 375వ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బి.సి.సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ పి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ముఖ్య అతితులుగా హాజరై సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ మొఘల్ రాజులను ఎదుర్కొని, అప్పుడు ఉన్న పరిస్థితులను ఎదుర్కొని బహుజనులకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించి న్యాయం చేశారన్నారు. అందుకే ప్రభుత్వం ప్రతి సంవత్సరం సర్వాయి పాపన్న గౌడ్ జయంతినీ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు బహుజనులకు చేరడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సర్వాయి పాపన్న ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ ను ఇండియన్ రాబిన్ హుడ్ గా అభివర్ణించారు. ధనవంతులను దోచి పేద అణగారిన వర్గాలకు పంచిపెట్టారని గుర్తుచేసారు. వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ట్యాంక్ బండ్ పై నేడు సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేసుకున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ జిల్లాలో శిథిలావస్తలో ఉన్న సర్వాయి పాపన్న కోటను అభివృద్ధి చేసేందుకు రూ. 4.7 కోట్లు కేటాయించినందుకు ప్రభుత్వానికి ధన్యావాదాలు తెలిపారు. అదేవిధంగా జనగామ జిల్లా పేరు ను సర్వాయి పాపన్న పేరుగా మార్చారాలని ప్రభుత్వాన్ని కోరారు. వనపర్తి పట్టణంలో బి.సి వసతి గృహం అద్దె భవనాల్లో కొనసాగుతుందని, ప్రభుత్వం ద్వారా 1.5 ఎకరాల స్థలం కేటాయిస్తే మంచి వసతి గృహం నిర్మాణం చేసుకుంటామని జిల్లా కలెక్టర్ ను కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ఆచరణలో పెట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. వనపర్తి గద్దర్ రాజారాం సర్వాయి పాపన్న గౌడ్ పై పాడిన పాట అందరిని ఆకర్షించింది. ఆర్డీఓ సుబ్రమణ్యం, బి.సి.సంక్షేమ శాఖ అధికారి పాండు, జిల్లా అధికారులు, సంఘ నాయకులు సైతం సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.






## గణేష్ ఉత్సవాలు శాంతి యుతంగా జేరుపుకుంద

ప్రజా గొంతుక మక్తల్ ప్రతినిది:- 18 ఆగస్టు కులమతాలకు అతీతంగా పండుగలను శాంతి యుతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలనీజిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు సోమవారం మక్తల్ నియోజకవర్గం లో ప్రవేట్ పంక్షన్ హాలులో వినాయక మండపాల నిర్వాహకులుకమిటి సభ్యులతో సవేశం నిర్వహించి గణేష్ నిమజ్జన ఊరేగింపులో డిజెలకు అనుమతులు లేవని నాలుగు బాక్సులు వరకే పెతటు కోవచ్చని ఉత్సవాల సమయంలో పోలీసు లకు సహరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ బృందం గణేష్ ఉత్సవాల యూత్ కమిటి లు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.



## భారీ వర్షానికి రోడ్లు ధ్వంసం.

పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు18: మెదక్ జిల్లా. శివంపేట మండలంలో భారీ వర్షాల కారణంగా చెరువులు కుంటలు నిండి, అలుగులు పారుతున్నాయి. మండల వ్యాప్తంగా ఇండ్లు వర్షాల కారణంగా జరిగింది. మరియు ఉసిరిక పల్లి నుండి -వెల్దుర్తి రెండు వరుసల ప్రధాన రోడ్డు, పాంబండ పోతుల గూడ మధ్య కల్వర్టులు నామమాత్రంగా ఏర్పాటు చేయడంతో భారీ వర్షాల కారణంగా ధ్వంసం అయ్యాయి. సంఘటన స్థలాన్ని పరిశీలించిన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి, తూప్రాన్ సిఐ రంగాకృష్ణ. ఎమ్మెల్యే సున్నిత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శిథిలావస్థలో ఇండ్ల నుండి, సురక్షితమైన ఇండ్లలో ఉండాలని, సురక్షిత ప్రాంతాల్లో నివసించాలని ప్రజలకు తెలిపారు. రహదారి పరిస్థితిని చూసి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రహదారి మరమ్మత్తులు చేసి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సున్నితా లక్ష్మారెడ్డి అధికారులకు తెలిపారు. అత్యవసర పరిస్థితిలో తప్ప బయటకు రావద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్, మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బహుజన చక్రవర్తి పాపన్న గౌడ్

మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు. మండల గౌడ సంఘం అధ్యక్షులు మాలే కృష్ణయ్య గౌడ్.కుల్కచర్ల,,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో గౌడ సంఘం అధ్యక్షులు మాలే కృష్ణయ్య గౌడ్, కార్యదర్శి మహేశ్వరం రాములు గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు.ఈ సందర్భంగా విగ్రహానికి పలువురు ముఖ్య నాయకులు పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,సొసైటీ చైర్మన్ మొగులయ్య,మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు,స్థానిక ఎస్ఐ.రమేష్ కుమార్ పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలపై జరుగుతున్న దౌర్జన్యానికి భూస్వాములు,పెత్తందార్లకు వ్యతిరేకంగా గోల్కొండ కూతుబ్ షాహీలతో పోరాడి కోటను స్వాధీనం చేసుకొని పరిపాలించిన గొప్ప వీరుడు సర్దార్ పాపన్న గౌడ్ అన్నారు.మొగల్ చక్రవర్తులపై దండెత్తిన మొదటి తెలంగాణ పోరుబిడ్డ,బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడిన వ్యక్తిగా కీర్తించారు.రకరకాల భూమి పన్నులకు వ్యతిరేకంగా పోరాడి భూస్వాముల వంచనతో ప్రాణం త్యాగం చేసిన ధీరుడని చరిత్ర లిఖించని బహుజన చక్రవర్తి పాపన్న గౌడ్ గొప్ప మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హరికృష్ణ,మాజీ ఎంపీపీ ఆంజలయ్య గౌడ్,వెంకటయ్య గౌడ్, పరిగి పరిరక్షణ కమిటీ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ ఆనందం,జానకిరామ్,తుప్పలి అశోక్ కుమార్,విజయ్ గౌడ్,అశోక్ గౌడ్,కాంగారి ఆంజనేయులు గౌడ్, జోగు రామచంద్రయ్య గౌడ్, అమృతయ్య గౌడ్,కాంగారి బాలు గౌడ్,పత్రిక మిత్రులు ఆంధ్రజ్యోతి కుమార్,ఈనాడు సురేష్,బ్రింగి శ్రీశైలం,నాగని వెంకట్ రాములు, వివిధ పార్టీల నాయకులు,కుల సంఘాల ముఖ్య నాయకులు, యువజన సంఘాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## లింగం ధనలో పోచమ్మ భువనాల మహోత్సవం అంగరంగ వైభవంగా

తొలి పోతురాజు బోనం సమర్పించిన రాజమోని కుటుంబం షాద్‌నగర్, ఆగస్టు 18 (ప్రజా గొంతుక):రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం లింగం ధన గ్రామంలో సోమవారం సాయంత్రం పోచమ్మ తల్లి భువనాల మహోత్సవం జరగ్గా అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామం మొత్తం ఉత్సవ వాతావరణంలో మునిగిపోయింది. భక్తులు డప్పుల వాయిద్యాలతో ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొని, తల్లికి బోనాలు సమర్పించారు.మొదటి పోతురాజు బోనంను రాజమోని మధుసూదన్ గౌడ్ కుటుంబం సమర్పించగా, గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించి తల్లిని దర్శించుకున్నారు. మహిళలు సంప్రదాయ బోనాల నృత్యాలతో పోచమ్మ తల్లిని ఆరాధించారు.పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఈ మహోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ %-% “ప్రతి సంవత్సరం పోచమ్మ తల్లి బోనాలు గ్రామ ప్రజలందరినీ ఒక్కచోట చేర్చే ఆధ్యాత్మిక పండుగ. తల్లిదేవి ఆశీస్సులతో గ్రామం శాంతి, సౌఖ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాం” అని తెలిపారు.





## ఎంపీ వద్దిరాజు ఇండియన్ పోర్ట్స్ బిల్లుపై రాజ్యసభలో ప్రసంగం

ప్రజా గొంతుక /హైదరాబాద్ /ఆగస్టు /18 భారత నౌకాశ్రయాలకు సంబంధించి 1908 సంవత్సరం నాటి పాత బిల్లులో సవరణలు తీసుకువస్తూ పోర్ట్స్, షిప్పింగ్,వాటర్ వేస్ శాఖల మంత్రి సర్బానంద సొనోవాల్ ప్రవేశపెట్టిన ఇండియన్ పోర్ట్స్ -2025 బిల్లును స్వాగతిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఈ కొత్త బిల్లు ఆధునికత వైపు తీసుకువెళ్లే దూరదృష్టితో కూడినదిగా భావిస్తున్నామన్నారు.ఇది తీర రాష్ట్రాలు వేగవంతమైన నిర్ణయాలు తీసుకునే వీలు కల్పిస్తూ ఆర్థికాభివృద్ధి మరింత దోహదపడగలదని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఈ బిల్లుతో కొత్త ఆవిష్కరణలతో పాటు పీపీపీ పద్ధతిలో మరిన్ని పెట్టుబడులు రావొచ్చని,వ్యాపారుల ఖర్చులు బాగా తగ్గడమే కాక లాభాలు గడించవచ్చన్నారు.ఈ కొత్త బిల్లు వల్ల పర్యావరణం కూడా రక్షించబడుతుందని,తీర ప్రాంతం లేనటువంటి తెలంగాణ రాష్ట్రానికి సరుకు రవాణా వేగవంతం కాగలదన్నారు.హైదరాబాద్-విశాఖపట్టణం, హైదరాబాద్ -ముంబాయి రైలు మార్గాల ద్వారా సరుకు రవాణా ఇంకా వేగవంతం కావడమే కాక, బాగా పెరుగుతుందని ఎంపీ రవిచంద్ర వివరించారు.అదేవిధంగా గోదావరి నదీ జలాల ద్వారా కూడా సరుకు రవాణాకు వీలవుతుందని,గొడౌన్స్ నిర్మాణాలు, లాజిస్టిక్స్ తో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని ఎంపీ వద్దిరాజు అన్నారు.ఈ ప్రయోజనాల దృష్ట్యా తమ పార్టీ బీఆర్ఎస్ ఇండియన్ పోర్ట్స్ బిల్లుకు మద్దతునిస్తుందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.

## -ఘనంగా సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి.

బడుగు బలహీనుల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. సోమవారం ఐడిఓసిలో ఆవరణంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ తో కలిసి ఆయన చిత్రపటానికి పుష్పమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న మొగలులను,గోల్కొండ నవాబులను ఎదిరించి తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగరవేసిన గొప్పవీరుడని అన్నారు.సర్దార్ పాపన్న గౌడ్ కేవలం ఒక వీరయోధుడే కాకుండా,సామాజిక న్యాయం కోసం అహర్నిశలు పోరాడిన సమాజ సంస్కర్త అని అన్నారు.సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పేదల కోసం ఆయన చేసిన త్యాగం,అన్యాయ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా నడిపిన ఉద్యమం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. గద్వాల శాసన సభ్యులు మాట్లా డుతూ మొగల్ సామ్రాజ్యం మరియు నిజాం దోపిడీ పాలనకు వ్యతిరేకంగా అచంచల ధైర్యసాహసాలతో పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికోసం తన జీవితాన్ని అర్పించి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. సమానత్వం,ఆత్మగౌరవం, న్యాయం కోసం ఆయన శాశ్వత ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఆయన త్యాగస్ఫూర్తిని స్మరించుకోవడం ప్రతి తరానికి గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ,నర్సింగ రావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి నిశిత, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక సేవే.. లయన్స్ క్లబ్ లక్ష్యం

-లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్ మోహన్ రేపాలఘనంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట ఎలైట్ ప్రమాణ స్వీకారోత్సవం ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు18) సూర్యాపేట : సేవా కార్యక్రమాలలో లయన్స్ క్లబ్ లు ముందుండాలని లయన్స్ క్లబ్ గవర్నర్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్ మోహన్ రేపాల, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కెవి ప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బాలాజీ బ్యాంకెట్ హాల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట ఎలైట్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ సామాజిక సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం అన్నారు.అంకితభావంతో సేవా కార్యక్రమాలను చేపట్టాలన్నారు.లయన్స్ క్లబ్ సేవలు పట్టణాలతో పాటు గ్రామాలలో విస్తరింపజేయాలని అన్నారు.ప్రజలకు ఉపయోగపడేలా భిన్నమైన సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని సూచించారు.అంతకు ముందు లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట ఎలైట్ ప్రెసిడెంట్ గా వెంపటి రవితేజ, జాయింట్ సెక్రటరీగా యామా సంతోష్, మంచాల శ్రీనివాస్, ట్రెజరర్ గా పూర్ణ శశికాంత్, ఎల్సీఐఎఫ్ గా రాజేంద్రప్రసాద్, జీఎంటీగా ఇమ్మడి శ్రీనివాస్, జీఈటీగా బెలిదే వెంకన్న, జీఎల్టీ వైస్ ప్రెసిడెంట్ గా బెలిదే అంజయ్య, నిమ్మల వెంకన్న జీఎస్టీగా అంతటి శరత్ ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇండక్షన్ ఆఫీసర్ కొండ సంతోష్, జీఎల్టి కో-ఆర్డినేటర్ రాచర్ల కమలాకర్,జిల్లా క్యాబినెట్ సెక్రటరీ చిలుకూరి రామకృష్ణ, జిల్లా జిఎంటి కో ఆర్డినేటర్ గుడిపురి వెంకటేశ్వరరావు, జోన్ చైర్ పర్సన్ కొండపల్లి లక్ష్మారెడ్డి , తన్నీరు ప్రమీల లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, బండారు రాజా, ఉప్పల రాజేంద్రప్రసాద్, పెండెం చంద్రశేఖర్, రీజియన్ సెక్రెటరీ ఫణి కుమార్ బెజ్జం, లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట అధ్యక్షులు మిరియాల సుధాకర్, కార్యదర్శి గుండా లక్ష్మయ్య, కోశాధికారి అనంతరావు, నూకల వెంకటరెడ్డి, యాద కిరణ్, నిర్మల, రేణుక, రాచకొండ శ్రీనివాస్, రవీందర్ రావు,రాములు, శంభు లింగారెడ్డి, వివిధ క్లబ్ ల సభ్యులు,వ్యాఖ్యాత వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.



## అగ్రవర్ణాల్లో ఉన్న పేదలకు ఈడబ్ల్యుఎస్ మోది ఇచ్చిన వరం

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు18) సూర్యాపేట: అగ్రవర్ణాల్లో ఉన్న పేదలకు ఈడబ్ల్యుస్ పథకం ప్రధాని మోడీ సర్కార్ ఇచ్చిన ఒక వరమని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వలన సివిల్ సర్వీసెస్ పరీక్షలలో అగ్రవర్ణ పేదలు 87 మంది ర్యాంకులు సాధించారని తెలిపారు. కేంద్రం తీసుకున్న నిర్ణయం వల్ల దేశంలో అగ్రవర్ణము లో ఉన్న పేదలంతా నరేంద్ర మోడీకి రుణపడి ఉంటారని తెలిపారు. ఆర్యవైశ్యులను అగ్రవర్ణాలు గానే చూస్తున్నారు తప్ప, వారిలో ఉన్న పేదలను గుర్తించకపోవడం బాధాకరమన్నారు. రిజర్వేషన్లు ఇవ్వడం తప్పు కాదు కానీ ఆర్యవైశ్యుల్లో ఉన్న పేదలకు ఈడబ్ల్యూఎస్ ఇవ్వడం వల్ల కొంతమంది నాయకులు విమర్శిస్తున్నారని అది తగదని తెలిపారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం19 ఆగస్టు 2025

# సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళి అర్పించిన

కంఠమహేశ్వర స్వామి గుడి చైర్మన్ మారగాని వెంకటేశ్వర్లు ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం గౌడ జాతి ముద్దుబిడ్డ సర్వాయి పాపన్నగౌడ్ జయంతినినేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామంలో సోమవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కంఠమహేశ్వర స్వామి గుడి చైర్మన్ మారగాని వెంకటేశ్వర్లు గౌడ్ పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి ఆయన సేవలను కొనియాడారు. గౌడ జాతి ఔన్నత్యానికి చేసిన కృషిని గుర్తుచేసుకొని ఆయన ఆశయాలతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాలతో పాటు, దళిత బహుజనుల సమాజానికి సేవ చేయాలన్నదే సర్దార్ పాపన్నగౌడ్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మాజీ ప్రజాప్రతినిధులు, కల్లుగీత కార్మిక సంఘం నేతలు, గౌడ యువత తదితరులు పాల్గొన్నారు.




# సర్దార్ సర్వాయి పాపన్న జయంతిలో జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ గారు

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట/ ప్రతినిధి/ రాజు జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 375 వ జయంతిని పురస్కరించుకొని జయంతి ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గారు హాజరుకాగా పాఠశాల ప్రాంగణంలో పూల మొక్కలతో పాటు పండ్ల మొక్కలను నాటారు అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా గండి రంజిత్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ తొలి రాజు బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు అరాచకాలను మొగులాయి దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడికి జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ రాజకీయ సామాజిక సమానత్వం కుల మతాల వివక్ష లేకుండా సమ సమాజ స్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పోరాడిన యోధుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి ధీరత్వానికి ప్రతీక పాపన్న గౌడ్ మహారాజ్ అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కోరపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దబ్బెట రవీందర్ పాఠశాల ఉపాధ్యాయులు బలరాం కుమారి స్పందన విద్యా కమిటీ చైర్మన్ గుడ్ల రాజు తదితరులు పాల్గొన్నారు




# ఉచిత మీల్స్ ఆన్ వీల్స్ ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలోలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్ 5 ఆధ్వర్యంలో సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండీ మీలా మహదేవ్ పుట్టినరోజు సందర్భంగా ఉచిత మీల్స్ ఆన్ వీల్స్ ను కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రేపాల మదన్ మోహన్, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కెవి.ప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ కంటి పరీక్షలు, శస్త్ర చికిత్సల కోసం వచ్చే నిరుపేదలకు, వారి సహాయకులకు ఉచిత భోజన సదుపాయం కల్పించడం అభినందనీయమని అన్నారు. లయన్స్ కంటి ఆసుపత్రిలో తక్కువ ఖర్చుతో కంటి జబ్బులకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలు లక్ష్యంగా లయన్స్ క్లబ్ లు ముందుకు సాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ సెక్రటరీ చిలుకూరి రామకృష్ణ, జిల్లా జిఎంటి కో ఆర్డినేటర్ గుడిపురి వెంకటేశ్వరరావు, జీఎల్టి కోఆర్డినేటర్ రాచర్ల కమలాకర్ లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, ఉప్పల రాజేంద్రప్రసాద్, బండారు రాజా, రీజియన్ చైర్మన్ కొండా సంతోష్, జోన్ చైర్ పర్సన్ కొండపల్లి లక్ష్మారెడ్డి, తన్నీరు ప్రమీల ,రీజియన్ సెక్రెటరీ ఫణి కుమార్, నూకల వెంకట రెడ్డి,మద్రు హనుమంతరావు, లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట అధ్యక్షులు మిరియాల సుధాకర్, కార్యదర్శి గుండా లక్ష్మయ్య ,కోశాధికారి అనంతరాములు, పొనుగోటి నిర్మల, విజయచంద్రిక, శంభులింగారెడ్డి, రాములు, రేణుక, వివిధ క్లబ్ ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసిన కాంటెస్ట్ కార్పొరేటర్ చిప్ప వెంకటేశ్వర్లు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదె నవీన్):రాష్ట్ర అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి కొండా మురళీ ఆదేశాల మేరకు వరంగల్ తూర్పు 23వ డివిజన్ కొత్తవాడలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు చెలిమల్ల విజయలక్ష్మి-సదానందం గార్ల ఖాళీ స్థలంలో ముగ్గు పోసి ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో 23వ డివిజన్ అధ్యక్షులు దామెర రాజ్ కమల్,ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ గొంద రజిత-శ్రీనివాస్,ఎండి అంజద్ లతో కలిసి ప్రారంభించిన చిప్ప వెంకటేశ్వర్లు నేత 23వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్,టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దామెర సర్వేశ్,కొలిపాక మదనయ్య,తాటిపాముల నర్సయ్య,ఆనందం సదానందం తదితరులు పాల్గొనడం జరిగింది.



# యూరియా లభ్యత, ఇందిరమ్మ ఇండ్ల, యువతకు ఉపాధి తదితర అంశాల పై పత్రికా సమావేశం నిర్వహించిన... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం**



గత సంవత్సరం కంటే 6000 మెట్రిక్ టన్నులు అధికంగా నేటికీ రైతులకు యూరియా సరఫరా చేసామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా లభ్యత, టామ్ కామ్, ఏటిసి/ఐటిఐ సీట్ల లభ్యత, టాస్క్, ఎన్.ఎ.సి వివరాలు, ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డుల జారీ వంటి పలు అంశాల పై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రస్తుత వానాకాలం సీజన్ లో గత సంవత్సరం కంటే నేటికీ 6 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అధికంగా సరఫరా చేశామని అన్నారు. మన జిల్లాలో వానాకాలం సీజన్ పంటకు 28 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, ఇప్పటి వరకు అ19 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా చేశామని, ప్రస్తుతం మన వద్ద 2500 మెట్రిక్ టన్నుల స్టాక్ అందుబాటులో ఉందని , రేపటి వరకు 300 మెట్రిక్ టన్నుల, ఆగస్టు 24న మరో 100 మెట్రిక్ టన్నులు ఆర్.ఎఫ్.సి.ఎల్ నుంచి వస్తాయని అన్నారు. రాబోయే రోజులలో జిల్లాకు యూరియా రేక్ మూమెంట్ ద్వారా కూడా స్టాక్ వస్తుందని, అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని , ముందస్తుగా స్టాక్ కొనుగోలు చేసి పెట్టుకోకుండా ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రైతులు యూరియా బ్యాగ్ పొలాలలో ఒకేసారి కాకుండా 15 రోజులు గ్యాప్ ఇచ్చి చల్లితే మరింత మెరుగ్గా ఫలితాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. గత పది రోజులుగా ఆర్.ఎఫ్.సి.ఎల్ నుంచి 1500 మెట్రిక్ టన్నులు రోడ్డు మార్గం ద్వారా ప్రత్యేకంగా తెచ్చుకున్నామని అన్నారు. ఆసిఫాబాద్ మంచిర్యాల జిల్లాలలో మహారాష్ట్ర లకు అక్రమంగా కొంత యూరియా తరలి వెళ్తుందని సమాచారం అందిందని, ఆ నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా పెద్దపల్లి జిల్లాలో కూడా అవసరమైన చోట చెక్ పోస్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 6400 పైగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని, ఇప్పటి వరకు 3926 లబ్ధిదారులు ఇండ్లకు ముగ్గు పోసుకున్నారని, 1466 వరకు బేస్మెంట్ వరకు నిర్మాణాలు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఆధార్ నెంబర్ ఆధారంగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు జమ అవుతున్నాయని, ఇప్పటివరకు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాలలో 19 కోట్ల 52 లక్షలు జమ అయ్యాయని అన్నారు పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేందుకు వీలుగా స్వశక్తి మహిళా సంఘాల నుంచి 4 కోట్ల 9 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని, మహిళా సంఘం లో సభ్యత లేని 10 మంది నిరు పేద కుటుంబాలకు కలెక్టరేట్ నుంచి లక్ష రూపాయలు చొప్పున రుణం కింద అందించామని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇటుక 5 రూపాయల 50 పైసలకే సరిపడా చేస్తున్నామని , మేస్త్రి కూడా ఎక్కువగా డబ్బులు తీసుకోకుండా జాగ్రత్తలు పాటించామని, ఇసుక, మట్టి ఉచితంగా సరఫరా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణం పనులు గ్రౌండ్ చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన 12 వేల 165 మంది కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ చేశామని, మరో 30 వేల సభ్యుల కొత్తగా రేషన్ పరిధిలోకి చేర్చడం జరిగిందని, మీసేవ కేంద్రాలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా వచ్చే నూతన దరఖాస్తులను కూడా పరిశీలిస్తున్నామని, నిరంతర ప్రక్రియల రేషన్ కార్డుల జారీ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. యువతకు ఉపాధి కల్పన కోసం జిల్లాలో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. అగ్ని వీర్ క్రింద సైన్యంలో ఎంపిక అయ్యేందుకు ఆసక్తి గల 200 అభ్యర్థులకు సింగరేణి ఎన్టీపీసీ సహకారంతో ఉచితంగా శిక్షణ అందిస్తున్నామని అన్నారు. టామ్ కామ్ క్రింద విదేశాలలో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాల కోసం ఆసక్తి గల యువకులు ముందుకు వస్తే జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. విదేశాలలో ఉన్న ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ఆగస్టు 26న కలెక్టరేట్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని, దీని జిల్లాలోని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. న్యాక్ కేంద్రం ద్వారా వినోద రంగంలో మూడు నెలల అందిస్తున్నామని, దీనికి చెల్లించాల్సిన ఫీజులో జిల్లా యంత్రాంగం నుంచి కొంత సబ్సిడీ అన్నారు. పెద్దపల్లి రీజినల్ టాక్ కేంద్రం ద్వారా కోర్సులు నేర్చుకున్న యువతకు మల్టీనేషనల్ కంపెనీలలో 3 నుంచి 7 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు లభిస్తున్నాయని, డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాల నుంచి పాసైన నిరుద్యోగులు ముందుకు వచ్చి కోర్సులకు టాస్క్ కోర్సులలో రిజిస్టర్ కావాలని అన్నారు.ఐటిఐ, ఏటీసీ కేంద్రాలలో అవసరమైన ఆధునిక యంత్రాలను అందుబాటులో పెట్టామని, ఈ కోర్సులలో సీటు కోసం ఆగస్టు దరఖాస్తుల స్వీకరిస్తామని, టాటా గ్రూప్ సహకారంతో ఏటీసీ కేంద్రాలను నడుపుతున్నామని, ఈ కోర్సులు చేసిన యువతకు మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని అన్నారు.జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల అప్రమత్తతో అధికార యంత్రాంగం ఉందని, 4 కల్వర్టు లు వరదల్లో మునగగా, 2 దెబ్బతిన్నాయని వీటి మరమ్మత్తుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఎల్లంపల్లి నుంచి వస్తున్న వరదను నిరంతరం మానిటరింగ్ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, వివిధ పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల వలన విద్యుత్ ప్రమాదానికి గురికాకుండాజాగ్రత్తలు తీసుకోవాలి

ఏఈ చందులాల్ ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట ఆగస్టు 18 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో మూడు రోజులుగా ఎడతెరిపిని వర్షాల కారణంగా మండల ప్రజలు విద్యుత్ వలన అప్రమత్తంగా ఉండాలని ఏఈ చందులాల్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షం పడుతున్నప్పుడు కరెంట్ స్తంభాలను గాని విద్యుత్ తీగలను గాని ఇనుము ను పట్టుకోవడం చేయరాదని మరియు రైతులు ట్రాన్స్ఫార్మర్ల దగ్గర దూరంగా ఉండాలని తెలిపారు మోటార్ సర్వీస్ వైర్లు కరెంటు లైన్ కు కరెంటు కనెక్షన్ చేసే సమయంలో దూరంగా ఉండి జాగ్రత్త వహించాలని ఇళ్లల్లో కరెంటు వద్ద వాటర్ హీటర్ చార్జర్ వైర్లను చిన్నపిల్లలకు దూరంగా ఉంచాలని ప్రతి ఒక్కరూ చార్జింగ్ పెడుతూ ఫోన్ మాట్లాడకూడదని కరెంటు సర్వీస్ వైర్ల కింద నిర్మాణాలు చేయకూడదని ఏదైనా సర్వీస్ వైర్ కనెక్షన్ సమస్య ఉన్నచో అధికారులకు ఫోన్ చేసి వారి ద్వారా కనెక్ట్ చేయించుకోవాలని వర్షాల వలన అందరూ జాగ్రత్త వహించాలని ఒకవేళ ప్రమాదం జరిగినచో పొడి కర్ర గాని ఇన్సులేటెడ్ వస్తువు ద్వారా మాత్రమే వేరు చేయాలని తెలిపారు ఏదైనా విద్యుత్ సమస్య వచ్చినచో టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సమాచారం ఇచ్చి విద్యుత్తు అధికారులకు సహకరించి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని ఏఈ చందులాల్ సూచించారు.

# సోమేశ్వర ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రపురం ఆగస్టు 18,పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురం డివిజన్ ఎస్.ఎన్ కాలనీ లో గల సోమేశ్వర ఆలయం లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగాయి,ఆలయ కమిటీ అధ్యక్షులు రాగం రమేష్ యాదవ్, జనరల్ సెక్రెటరీ బి సాయిలు, వైస్ అధ్యక్షులు నవీన్, పవన్,పి నర్సింలు, శివయ్య, బి రాములమ్మ, వీ రవి, కమిటీ సభ్యులందరూ ఘనంగా కృష్ణాష్టమి వేడుకలునిర్వహించారు, ఈ కార్యక్రమానికి పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ,భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ,రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. అలాగే ఏర్పాటు చేసిన ఉట్టి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక బహుమతులు అందచేశారు. అనంతరం భారతి నగర్ డివిజన్ ఫెన్సింగ్ ఏరియా లో శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో బోనాల ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి కిషన్ ఏర్పాటు చేసిన బోనాల కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ సర్కిల్ ప్రెసిడెంట్ పరమేష్ యాదవ్,నరేష్,జాకీర్ పలువురు బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయ శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్): ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయంకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. అంతకముందు ఆలయ పూజారులు పూర్ణకుంభంలో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# సాదుల్లా నగర్ గ్రామంలో పడకేసిన పారిశుద్ధ్యం

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు18// హత్నూర మండలం సాదుల్లా నగర్ గ్రామంలో పారిశుద్ధ్యం పడకేసింది. పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారడం వల్ల చెత్తా చెదారం ఎక్కడి కక్కడ పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అసలే వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని భయాందోళన చెందుతున్నారు. గతంలో ఎన్నో మార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలనీ సూచించినప్పటికీ ఎవరు పట్టించుకోక పోవడంతో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఎన్ని సార్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి ఫలితం లేదని అన్నారు. ఇంకా ఇలానే పట్టించుకోకుండా ఉంటే వర్షాకాలం కావడంతో విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు




RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి...

## మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం**







వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు తో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ , రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని, యూరియా కోసం రైతులు గంటల సమయం లైన్ లో నిలబడటం వల్ల కొంత అసంతృప్తి చెందుతున్నారని మంత్రి తెలిపారు. రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు.యూరియా సరఫరా పై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు. సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం నువ్వంటే కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కోరత ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు వ్యవసాయం కోసం కేటాయించిన పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కొంత సమాచారం అందించిందని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు.వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని ఆకస్మిక తనిఖీ చేయాలని, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు.జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి.సి.పి.కరుణాకర్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి. శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 12న జరిగే మహాధర్నాని జయప్రదం చేయాలి




తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:సెప్టెంబర్ 12న హైదరాబాద్ లో జరిగే మహాధర్నాని జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కోతి మాధవి,తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండాల సందీప్ లు అన్నారు. జిల్లా కేంద్రంలో రైతు మార్కెట్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సెప్టెంబర్ 12న ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద జరిగే టి యు జెఏసి మహాధర్నా కరపత్రాలను సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఆంధ్ర పీడితను తొలగించుకొని తెలంగాణను తెచ్చుకున్న ఉద్యమకారులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులను పాలకులు విమర్శించారని గత ప్రభుత్వంతోపాటు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇంటి స్థలాలు, పెన్షన్లు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రులు ఎమ్మెల్యేలు దగ్గరికి వెళ్లిన ఇంతవరకు ఉద్యమకారులను ఎవరు కూడా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ తన కుటుంబం మొత్తం సంపాదించుకున్నారు గాని తెలంగాణ ప్రభుత్వం కోసం ఉద్యమకారులు చేసిన పోరాటాలు మాత్రం గుర్తుపెట్టుకోలేదని తెలిపారు. సెప్టెంబర్ 12వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే టి యు జేఏసీ మహా ధర్నాను ఏర్పాటు చేస్తున్నామని ఈ ధర్నాకు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు, విద్యార్థి సంఘాలు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహాధర్నా తర్వాత తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం పట్టించుకోకపోతే ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టి యు జెఏసి రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి మురళి,తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక రాష్ట్ర నాయకులు ఎస్,మల్లయ్య యాదవ్,తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు వీరబోయిన రవి యాదవ్, మల్లయ్య యాదవ్, సంతోష, కమలమ్మ, గణేష్, రాజు, సుధాకర్, చంద్ర రామ్మూర్తి, శ్రీనివాస్, గౌడిచర్ల రాఘవులు, విజయ్, హజారి గణేష్, ఎడ్ల సుధాకర్,జె,రాజు, వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం 2025 ప్రకారం రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించాలి




అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్ వనపర్తి జిల్లా ప్రజా గొంతుక ఆగస్టు 18 వనపర్తి జిల్లా భూభారతి చట్టం 2025 ప్రకారం రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడంలో వేగం పెంచాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్ తహసిల్దార్లను ఆదేశించారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ సదస్సులో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం పై తహశీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఒక్కో మండలం వారిగా ఉన్న పెండింగ్ దరఖాస్తులు, గత వారం రోజుల్లో పరిష్కరించిన దరఖాస్తుల పై సమీక్ష నిర్వహించారు. వచ్చిన దరఖాస్తులను పరీక్షించి త్వరగా పరిష్కరించాలని, ఆర్డీఓ, కలెక్టర్ లాగిన్ కు పాటించాల్సిన దరఖాస్తులు తగిన నివేదికలతో త్వరగా పంపించాలని ఆదేశించారు. పెండింగ్ మ్యుటేషన్, సక్షేషన్ దరఖాస్తులకు నిబంధనల ప్రకారం రుసుము కట్టించించుకొని ఆమోదం తెలపాలని సూచించారు. తిరస్కరించాల్సిన దరఖాస్తులకు తగిన కారణాలతో నివేదిక సిద్ధం చేసుకోవాలని, కలెక్టర్ ఆమోదం తర్వాత నే తగిన కారణాలతో తిరస్కారానికి సి.సి. ఎల్. ఎ కు పంపించాల్సి ఉంటుందని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులు ఆమోదించాల్సినవి, తిరస్కరించాల్సినవి కారణాలతో సహా సిద్ధం చేసుకోని పెట్టుకోవాలని ఆదేశించారు.డిస్పోజల్ శాతం తక్కువ ఉన్న తహశీల్దార్ల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు ఆమోదించడం కానీ తగిన కారణాలతో తిరస్కరించడం కానీ జరగాలని, పెండింగ్ పెట్టుకుంటే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, డి.సెక్షన్ సూపరిండెంట్ మదన్ మోహన్, కలెక్టరే ఎ. ఒ భాను ప్రకాష్, అందరూ తహశీల్దార్లు పాల్గొన్నారు.

## సన్న చిన్న కారు, ఎస్సి, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పై వ్యవసాయ యాంత్రల పంపిణీ....

### జిల్లా వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025 లో భాగంగా సన్న చిన్న కారు, ఎస్సి, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పై వ్యవసాయ యంత్రాల పంపిణీ కు శ్రీకారం చుట్టిందని జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద (స్ప్రేయర్స్ (హ్యాండ్, బ్యాటరీ పవర్) , రోటావేటర్స్, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్స్, కల్టివేటర్స్, బండ్ ఫార్మర్స్, బ్రష్ కట్టర్, పవర్ టిల్లర్స్, గడ్డి కట్టలు కట్టె మెషిన్స్ మొదలైనవి 50 శాతం రైతుపై పంపిణీ చేసేందుకు నిర్ణయించామని అన్నారు. ఆసక్తి గల రైతులు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద లబ్ధి కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను, మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆపరేటర్లు పేర్కొన్నారు.

## హాలియా ఆగ్రో (పెస్టిసైడ్) ఎంప్లాయిస్ యూనియన్ ఆర్థిక సాయం..



(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:18నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలం సూరేపల్లి గ్రామానికి చెందిన గంగరాజు అనే వ్యక్తి హాలియాలోని పెస్టిసైడ్ కంపెనీలో పనిచేసి ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యాడు.ఆర్థిక స్థోమత లేని అతనికి మిగతా అన్ని కంపెనీల సభ్యులు మరియు పెస్టిసైడ్ షాప్ యజమానులు చందాలు వేసుకుని 55000/- రూపాయలు అతనికి అందజేయడం జరిగింది.

## ఘనంగా బొడ్రాయి ముత్యాలమ్మ జాతర



ప్రజా గొంతుక ఆగస్టు 18 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధిములకలపల్లి:మొగరాలగుప్ప గ్రామంలో బొడ్రాయి,ముత్యాలమ్మ దేవతల బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు.బోనాల కార్యక్రమం గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో మహిళలు,యువకులు గ్రామ ప్రజలు అందరూ కలిసి ఎంతో ఘనంగా బోనాల జాతరను ఏర్పాటు చేశారు.గ్రామంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో,అష్టా ఐశ్వర్యాలతో,పాడి పంటలు పండాలని.సంవత్సర కాలమంతా వర్షాలు సమృద్ధిగా కురవాలని.గ్రామదేవతలకు నీళ్లు పోసి మొక్కులు చెల్లించారు.వర్షం కురుస్తున్న లెక్కచేయకుండా బోనాల జాతరకు గ్రామ ప్రజలు అందరూ ఎంతో ఆసక్తిగా పాల్గొని బోనాల పండుగను జరుపుకోవడంతో గ్రామం మొత్తం పండగ వాతావరణం తలపించింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కిసారి గోపయ్య కొంగ్రం పోతురాజు కీసరి వెంకటేశ్వర్లు,రాములు,గడ్డం బాబు తానం వెంకటేష్ మరియు యూత్ కమిటీ సభ్యులు,మహిళలు కీసరి వెంకటలక్ష్మి,గడ్డం వెంకటమ్మ,కిసారి వెంకటమ్మ కిసారి కృష్ణకుమారి,కీసరి చిట్టెమ్మ,నాగమణి,కొడిమే వెంకట్టమ్మ,గడ్డం సీతమ్మ,కొంగ్రు రాజమ్మ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం19 ఆగస్టు 2025



# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలిజిల్లా కలెక్టర్‌కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఅర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన స్వరూప భారీ వర్షాలకు తన ఇండ్లు కూలిపోయిందని, తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు పెద్దపల్లి మండలం రాఘవ పూర్ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త బొబ్బిలి సత్యనారాయణ పెద్ద బొంకూరు గ్రామంలో సర్వే నెంబర్ 534 లో 6 ఎకరాల భూమి ఎల్.ఆర్.ఎస్ అనుమతులు తీసుకోకుండా విచ్చలవిడిగా ఓపెన్ ప్లాట్లు అమ్మకాలు కొనుగోలు జరుగుతున్నాయని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన గోనెల రవి, ఎస్.లక్ష్మీ, ఓదెలు , రాజమల్లు గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి 59వ సర్వే నెంబర్ లో భూమి గత 40 సంవత్సరాలుగా పూర్వీకుల నుండి సాగు చేసుకుంటున్నారని, ఆ భూమి ప్రస్తుతం తన కబ్జాలో ఉందని, తనకు ఎటువంటి పట్టా లేదని మోకా పై సర్వే చేయించి పట్టాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు

## ఘన నివాళి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఘన నివాళులు అర్పించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర, ముఖ్య అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు పాటుపడాలని జిల్లా కలెక్టర్ కోరారు. వీరోచిత పోరాటానికి, సమానత్వానికి ప్రతీకగా పాపన్న గౌడ్ నిలిచారని అన్నారు. గోల్కొండ కోట నుంచి ఈ ప్రాంతాన్ని ఆయన పాలించారని, ప్రతి వర్గాన్ని తన పాలనలో కలుపుకొని వెళ్లారని అన్నారు.ఔరంగ జేబ్ ప్రపంచంలో మంచి కీర్తి సంపాదిస్తున్న సమయంలో ఒక సామాన్య వ్యక్తి నుంచి గోల్కొండ కోటను స్వాధీనం చేసుకుని పరిపాలన చేసే స్థాయికి పాపన్న గౌడ్ ఎదిగారని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం పాపన్న గౌడ్ పోరాటాలను గుర్తు చేసుకుంటూ ఆయన జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసి అభివృద్ధి అధికారి రంగా రెడ్డి, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు ఎం.అంజయ్య గౌడ్, మాజీ ఎం పి పి గోపగాని సారయ్య గౌడ్, గౌడ సంఘాల నాయకులు బాలసాని వెంకటేశం గౌడ్, జాగిరి అంజి గౌడ్, పడాల సతీష్ గౌడ్, మూల మల్లేశం గౌడ్,బొబ్బిలి రాజమౌళి గౌడ్, కొండ సుజాత గౌడ్, బీసీ నాయకులు తాడూ రి శ్రీమాన్, నరేంద్ర, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో మల్లు స్వరాజ్యం విగ్రహం పెట్టాలి

జాగృతి జిల్లా అధ్యక్షురాలు సూరారపు కృష్ణవేణి ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు18) సూర్యాపేట: తొలి దశ ఉద్యమంలో చాలా పోరాటాలు చేసిన మల్లు స్వరాజ్యం విగ్రహం పెట్టాలని జాగృతి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు సూరారపు కృష్ణవేణి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మహావీర్ మినీ



ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు సూర్యాపేటలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలకు మల్లు స్వరాజ్యం పేరు పెట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పోరాటాల గడ్డ సూర్యాపేట జిల్లా కు నన్ను జాగృతి జిల్లా అధ్యక్షురాలు గా చేసిన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. సూర్యాపేటలో ఉన్న అన్ని సమస్యల మీద పోరాటం చేయడానికి జాగృతి ముందుంటుందని తెలిపారు. రోడ్ల సమస్యలు ఏవైతే ఉన్నాయో వాటిని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. దేశంలో ఎక్కువ పంట దిగుబడి వచ్చేది కేవలం తెలంగాణ రాష్ట్రంలోనేనని అలాంటి ఈ రాష్ట్రంలో రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకొని వారి కావలసిన సౌకర్యాలను కల్పించాలని కోరారు. కాలేజీలలో కాలేజీలలో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ త్వరగా అందేటట్టు చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను తెలిపారు. సూర్యాపేటలో వైద్యం కల్తి జరుగుతుందని సరైన వైద్యం అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. త్వరలో మండల, జిల్లాస్థాయిలో జాగృతి నాయకుల ఎన్నిక జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగృతి సీనియర్ రాష్ట్ర నాయకులు ఇస్మాయిల్, సైదిరెడ్డి, ఉమారాణి, సాయి గౌడు, సంజీవ్ నాయక్,దిలీప్ ప్రజాపతి, నకిరేకల్ చిరంజీవి, అఖిల్, అభి, నరేందర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక నేరం మోసం కేసులో గోనూరు రమేష్ అరెస్ట్ రిమాండ్

వనపర్తి సీఐ కృష్ణయ్య ఆర్థిక మోసం నేరాలకు పాల్పడితే ఎలాంటి వారైనా చర్యలు తప్పవువనపర్తి సీఐ .కృష్ణయ్య వనపర్తి జిల్లా (ప్రజా గొంతుక) ఆగస్టు 18బ్యాంకులను మోసం చేసి కోట్ల రూపాయల రుణం పొంది ఆర్థిక నేరానికి పాల్పడిన కేసులో నిందితులకు లబ్ది చేకూర్చాలని చేసిన కుట్రలో భాగస్వామ్యం ఉండటంతో ఓ వ్యక్తిని వనపర్తి పోలీసులు అరెస్ట్ చేశారు.. వనపర్తి పట్టణానికి చెందిన కానిస్టేబుల్ రాకేష్ కేసులో కుట్ర పూరితంగా వ్యవహరించినందుకు నిందితుడైన వనపర్తి పట్టణ వాసి గోనూర్ రమేష్ ను సోమవారం రోజు వనపర్తి పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేసి బ్యాంకులను మోసం చేయడానికి బ్యాంక్ నుండి పొందిన రుణంతో వేరే ఆస్తులు కొని రాకేష్ కు సహకరించడం కోసం గోనూర్ రమేష్ ఏజీపీఏ చేసుకున్నట్లు గుర్తించామని సీఐ తెలిపారు. రాకేష్ చేసిన ఆర్థిక నేరంలో గోనూరు రమేష్ కుట్రలో భాగస్వామ్యం ఉందని విచారణలో తేలినందున అతనిని అరెస్ట్ చేసి రిమాండ్ చేశామని అన్నారు.ప్రభుత్వ సంస్థలు లేదా ప్రైవేటు సంస్థలను వ్యక్తులను ఉద్దేశపూర్వకంగా కుట్రచేసి మోసం చేస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# రాష్ట్ర జనరల్ సెక్రటేరిగా చర్లపల్లి సురేష్ గౌడ్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకల్ల వీరేశం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం, రాష్ట్ర జనరల్ సెక్రటేరిగా పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం జజీలకుంట గ్రామానికి చెందిన చర్లపల్లి సురేష్ గౌడ్ ని నియమించిన తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, మరియు మహిళ అధ్యక్షురాలు బీమగానీ సౌజన్య. ఈ సందర్భంగా చర్లపల్లి సురేష్ గౌడ్ మాట్లాడుతు, నా నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు, మరియు నాకు వచ్చిన అవకాశాన్ని బీసీ సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు.




# గంగమ్మ తల్లికిహారతి పూజ

ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రజా గొంతుక//నర్సాపూర్ ఆగస్టు18// గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు నర్సాపూర్ పట్టణంలోని రాయా రావు చెరువు అలుగు పారుతుంది. ఈ సందర్భంగా కట్టమీద నెలకొన్న మైసమ్మ తల్లి,రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి.అనంతరం కట్ట తుం వద్ద గంగమ్మ తల్లికి హారతి ఇచ్చి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు చంద్రా గౌడ్,అశోక్ గౌడ్,సత్యం గౌడ్,షేక్ హుస్సేన్,ప్రసాద్,బాల్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్,భిక్షపతి,మమ్మద్, జితేందర్ రెడ్డి,జ్ఞానేశ్వర్ గుప్త తదితరులు పాల్గొన్నారు





# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి ( ఇంద్రాల హరీష్),కోరుట్ల కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో గౌడ సంఘమా ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూతెలంగాణ వీరత్వానికి, బహుజన రాజ్య స్థాపనకు, సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వీరుడు, శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన 375వ జయంతి వేడుకలు నిర్వహించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ దుంపల నర్సు రాజా నర్సయ్య, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ పరిరక్షణలో అపార శివాజీ స్వరాయి పాపన్న గౌడ్

మహమ్మదాబాద్ ఆగస్టు 18 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ స్వరాయి పాపన్న అని మాజీ ఎంపీపీ శాంతి రంగ్య నాయక్ అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో. మాజీ ఎంపీపీ శాంతి రంగ్య నాయక్, మాజీ కోఆప్షన్ రహీం, మాజీ ఎంపిటిసి రాధికా వేణు గౌడ్, ఆర్యవైశ్య నాయకుడు అనంత సార్, ప్రదీప్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటయ్య, రాములు, యాదయ్య, కేశవులు, నరేష్ గౌడ్, వినోద్ గౌడ్, రాములు, తదితరులు పాల్గొన్నారు



# ఆగి ఉన్న లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు ,11మందికి తీవ్ర గాయాలు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఆగస్ట్ 18 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొత్తగట్టు సింగారం స్టేజి వద్ద ఆగి ఉన్న లారీని ఆర్టీసి బస్సు ఢీకొనడంతో 11 మందికి తీవ్ర గాయాలయ్యాయని ఎస్సై పరమేశ్వర్ తెలిపారు వివరాల్లోకి వెళితే సోమవారం మధ్యాహ్నం హనుమకొండ నుండి కాలేశ్వరం వెళుతున్న ఆర్టీసీ బస్సు శాయంపేట మండలం కొత్తగట్టు సింగారం స్టేజి వద్ద పార్కింగ్ సిగ్నల్ లైట్స్ లేకుండా లారీ ఆగి ఉండగా మరో లారీ పంచరై హన్మకొండకు వెళ్లే దారిలో ఉండగా హనుమకొండ వెళ్తున్న మరో లారీ ఎదురుగా రావడంతో బస్ డ్రైవర్ అప్రమత్తమై సడన్ బ్రేక్ వేయడంతో ఆగి ఉన్న లారీ లారీ వెనుక బాగాన బస్సు ఢీ కొట్టింది బస్సులో సుమారు 50 మంది ప్రయాణికులు ఉండగా 11 మందికి తీవ్ర గాయాలు కావడంతో వారిని అంబులెన్స్ లో ఎంజీఎం తరలించినట్లు కొంతమందికి స్వల్పంగా గాయపడగా బస్సు ముందు భాగం అద్దాలు పూర్తిగా పగలడంతో ,అలాగే ఆగి ఉన్న లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేపట్టినట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు.




# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

వలిగొండ, ఆగస్టు 18 ప్రజా గొంతుక ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో సోమవారం రోజు బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు సర్దార్ సర్వాయి పాపన్న గోల్కొండ కోటను ఏలిన మొదటి బహుజన రాజుగా చరిత్రలోకి ఎక్కిన మహావీరుడు ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్. ఈ కార్యక్రమంలో బాలగోని బిక్షపతి గౌడ్(పెద్ద గౌడ్ ) గౌడ సంఘం అధ్యక్షుడు బొడిగె ఐలయ్య గౌడ్ బందారపు లింగస్వామిగౌడ్ బాలగోని మల్లయ్య గౌడ్ దంతూరి శంకరయ్య బొడిగె యాదయ్య గౌడ్ గోద అచ్చయ్యగౌడ్ బాలగోని లక్ష్మీనారాయణ గౌడ్ కాటం గణేష్ గౌడ్ దంతూరి పరమేష్ గౌడ్ బాలగోని సంతోష్ గౌడ్ బాలగోని శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# వర్షాలకు కూలిన రెండు ఇండ్లు తప్పిన పెను ప్రమాదం.

కూలిన ఇండ్లను సందర్శించిన జువ్వాడి నర్సింగ రావు ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల కోరుట్ల పట్టణ బండపల్లి 30 వార్డులో గత కొద్దిరోజుల కురుస్తున్న భారీ వర్షాల వలన రెండు ఇండ్లు కూలిపోయాయి ఇంటి యజమానులు ఎండి అమిరుద్దీన్ ఎండి లతీఫ్ అప్రమత్తంగా ఉండడం వలన ప్రమాదం తప్పింది అట్టి కూలిన ఇండ్లను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు తహసిల్దార్ కృష్ణమోహన్ కమిషనర్ రవీందర్లతో కలిసి సందర్శించారు తక్షణ ఆర్థిక సహాయాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపరంగా అన్ని విధాల ఆదుకుంటామని ప్రభుత్వం ద్వారా తక్షణ సహాయం కింద 1 లక్ష 20 వేల అందజేయాలని తాహాసిల్దార్ కమిషనర్ లను కోరారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# బీజేపీ పార్టీలో భారీ చేరికలు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రక్మి తండా వాసులు 10 మంది యువకులు మాలోత్ ప్రవీణ్, మాలోత్ ధర్మ, సాగర్, మాలోత్ నవీన్, మాలోత్ భాస్కర్, మాలోత్ చరణ్, మాలోత్ హరి కృష్ణ, మాలోత్ సంతోష్, మాలోత్ మహేష్, మాలోత్ హరి , మండల ఉపాధ్యక్షులు కాసుల రంజిత్ ఆధ్వర్యంలో, మండల అధ్యక్షులు నాయిని అనూష, అశోక్ , అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యమని ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారురాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని యూవకులు బిజేపి పార్టీలో చేరాలని అన్నారుఈ కార్యక్రమంలో నెక్కొండ మండల ఉపాధ్యక్షులు దామచర్ల రామారావు ప్రధాన కార్యదర్శి రాంపల్లి రాజగోపాల్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సింగిల్ మోహన్ రెడ్డి, రావుల వెంకన్న, మల్లం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు



# గోదారమ్మకు పూజలు నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్ ),కోరుట్ల ఉత్తర తెలంగాణ ప్రాంతానికి వర ప్రధాయి ని అయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుజువ్వడి కృష్ణారావు సోమవారం రోజున గోదారమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎగువన మహారాష్ట్రలో భారీ వర్షాలు కురవడం గోదావరి నది ఉధృత ప్రవాహం తో శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారింది దీంతో వరద గేట్లు ఎత్తి నీటిని దిగువ ప్రాంతానికి వదిలా రు ఈ సందర్భంగా జువాడి కృష్ణారావు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పోచంపాడు లోని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు వద్ద గోదావరి మాతకు ప్రత్యేక పూజ లు నిర్వహించారు అనంతరం బాణాసంచా పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి మెట్టుపల్లి కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు అల్లూరి మహేందర్రెడ్డి పెరుమళ్ళ సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేశం గౌడ్ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ హఫీజ్ శ్రీనివాస్ కొమిరెడ్డి లింగారెడ్డి,కోరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు




# ఘనంగా వివాహ వేడుక

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండల కేంద్రా%శీ% లో స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన తాళ్లూరి శ్రీను - మార్తమ్మ దంపతుల ద్వితీయ కుమారుడు చిరంజీవి" జగదీష్ బాబు వివాహ వేడుక ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి ఎస్సీ కాలనీలో తన అమ్మమ్మ తాతయ్య ఇంటి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా గొంతుక న్యూస్ మధిర నియోజకవర్గం ఇంచార్జ్ ఇరుగు పుల్లారావు పాల్గొని నూతన వధూవరులు ( జగదీష్ బాబు నిరూప) లను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులు జగదీష్ బాబు నిరూప లను సంఘ పెద్దలు మరియు బందు మిత్రులు వారి ఇరువురి స్నేహితులు శ్రేయోభిలాషులు తదితరులు ఆశీర్వదించారు.



# కొంతంపల్లిలో బోనాల తొట్టెల ఊరేగింపు కార్యక్రమం.

ముఖ్యఅతిథిగా హాజరైన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి. ఘన స్వాగతం పలికిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి, చింతల వెంకట్రాంరెడ్డి. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 18: మెదక్ జిల్లా. శివంపేట మండలం, కొంత%అ% గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా గ్రామదేవతలకు బోనాల ఊరేగింపు కార్యక్రమంలో భాగంగా, అమ్మవారికి తొట్టల ఊరేగింపు కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి, మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ బోనాల పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, గోమరం తాజా మాజీ సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి, ఉప సర్పంచ్ కాముని శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి కమలా పూల్ సింగ్, వారాల గణేష్, సికెఆర్ యువసేన సభ్యులు, కెవిఆర్ యువసేన సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.





# బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు..

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం కేంద్రంలో గౌడ సంఘం అధ్యక్షులు నాగపురి రవి గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ జాగిరి అంజి గౌడ్ మాట్లాడుతూ, సర్వాయి పాపన్న సామాన్య గీతా కార్మిక కుటుంబంలో పుట్టి 22 రాజ్యాలను జయించి చివరకు గోల్కొండ కోటను రాజధానిగా చేసుకుని ఏలిన చక్రవర్తిగా కీర్తింపబడ్డాడు. ఆనాటి కాలంలోనే ఆర్థిక సమానతను సామాజిక న్యాయాన్ని పాటించిన గొప్ప దార్శనికుడు అని కొనియాడడం జరిగింది. తన చరిత్రను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం ఈరోజు ట్యాంక్ బండ్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజ చేయడం హర్షనియమని, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఆ మహనీయుని ఆశయ సాధన స్ఫూర్తిగా భావితరాలు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ,పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్, ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సింగిల్ విండో డైరెక్టర్ చింతం స్వామి, బొంగుని శ్రీనివాస్,బైరి రవి, బోడకుంట చిన్నస్వామి, ఐల స్వామి, చింతల పరశు రాం,సిరిసేటి రాహుల్, పచ్చిమట్ల శ్రీనివాస్,ముంజల మహేందర్,మార్క సతీష్, మరియు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.


# కలెక్టరేట్ ముందు గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నం..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన వ్యక్తి కలెక్టరేట్ ముందు గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు తన తండ్రి బండి మధునయ్య కిష్టంపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్వీపర్గా పనిచేస్తున్న క్రమంలో, విధి నిర్వహణలో భాగంగా స్వతంత్ర దినోత్సవం రోజున జాతీయ జెండాను స్టోర్ రూమ్ లో భద్రపరిచే క్రమంలో విషపురుగు పుట్టగా చికిత్స కొనసాగుతుండగా చనిపోగా, విధి నిర్వహణ తన తండ్రి చనిపోగా,సంబంధిత అధికారులు మృతదేహం వద్దకు చేరుకొని కొడుకు అయినా బండి సతీష్ కు ఉద్యోగవశం కల్పిస్తా అనే మాట హామీ ఇచ్చి రోజులు గడుస్తున్న, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ప్రజాప్రతినిల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన దాటవేస్తున్నారని, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు పేర్కొన్నట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.




# గ్రామదేవతలకు బోనంతో నైవేద్యం సమర్పించడం మన ఆచారం : ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

కేశంపేట మండల కేంద్రంలో పోచమ్మ బోనాల మహోత్సవం ప్రజా గొంతుక. షాద్ నగర్ కేశంపేట : గ్రామదేవతలకు బోనంతో నైవేద్యం సమర్పించడం మన పూర్వీకుల ఆచారమని, బోనాల సమర్పణ ద్వారా అమ్మవారు శాంతించి గ్రామ ప్రజలను అంటువ్యాధుల నుండి రక్షిస్తారని మనందరి విశ్వాసమని ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి తెలిపారు.కేశంపేట మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన పోచమ్మ బోనాల మహోత్సవంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా పాల్గొన్నారు. అమ్మవారి బోనాల ఊరేగింపులో చేరి భక్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తలసాని వెంకటరెడ్డి, పోమల్ పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, లింగందాన ఉప సర్పంచ్ సుదర్శన్ గుప్తా, నాగిళ్ల వెంకటేష్, ప్రవీణ్ రెడ్డి, మురళి, సతీష్, నక్క గోపాల్, పిల్లి అమరేష్, బైకని శేఖర్, దశరథ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# డాక్టరేట్ సతీష్ యాదవ్ ని సన్మానం చేసిన గౌడ సంఘం నాయకులు,

వనపర్తి జిల్లా ( ప్రజా గొంతుక) ఆగస్టు 18 వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం రోజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా వనపర్తి గౌడ సంఘ నాయకుల ఆహ్వానం మేరకు సర్దార్ పాపన్న గౌడ్ పటానికి ఘనంగా నివాళులు అర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ .ఈ సందర్భంగా మొన్నటి రోజున పాండిచ్చేరిలో సేవా విభాగంలో డాక్టరేట్ పొందిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ను మార్కెట్ కమిటీ చైర్మన్, గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రమేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టి యాదవ్ ,సురేష్ గౌడ్, ఆధ్వర్యంలో సతీష్ యాదవ్ ని శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు కోళ్ల వెంకటేష్, ప్రజా గాయకుడు రాజారాం ప్రకాష్, బహుజన నాయకుడు గంధం నాగరాజు, మాజీ కౌన్సిలర్లు బ్రహ్మాచారి, ఉగ్గ%శీ% తిరుమల్, మధు గౌడ్, ఉపాధ్యాయులు వరప్రసాద్ గౌడ్, ఐక్యవేదిక నాయకులు వెంకటేశ్వర్లు, గౌని కాడి యాదయ్య, కొత్తగోళ్ల శంకర్, బొడ్డుపల్లి సతీష్, యువ కాంగ్రెస్ నాయకులు జంగిడి రవి, రాహుల్, మరియు గౌడ సంఘ నాయకులు, ఇతర మాజీ ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఘనంగా శ్రావణమాసం చిన్న జాతర

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవేచర్ల పరిధిలోని ఏకశిలా పర్వతంగ పేరుగాంచిన శ్రీ పాంబండ పుణ్యక్షేత్రం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసంను పురస్కరించుకొని చిన్న జాతరను దేవాలయ కార్యనిర్వాహణ అధికారి బాలనర్సయ్య,దేవాలయ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నియమ నిబంధనలను పాటిస్తూ భక్తులు శ్రావణమాసాన్ని నెల రోజులపాటు ఒక్కపొద్దులతో ఉంటూ స్వామివారిని దాన్నిస్తూ నిత్య పూజలు చేయడం జరుగుతుందని తెలిపారు. శ్రావణమాసం చివరి సోమవారం నాడు భక్తులు బండ్లతో ఊరేగింపు చేసి స్వామివారి ఆలయం చుట్టూ ప్రదర్శనలు చేయడము జరిగిందని తెలిపారు.భక్తులు ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకొని స్వామివారిని దర్శించుకోవడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యవర్గ బృందం,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు..

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంతెలంగాణ తొలి చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి పురస్కరించుకొని సోమవారం ఓదెల మండలం జీలకుంట గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చర్లపల్లి రాజు మాట్లాడుతూ,, బహుజన రాజ్యాధికార, పోరాట యోధుడు, ధీరత్వానికి ప్రతీక, పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారపోసిన మహాయోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. గౌడ సంఘం అధ్యక్షులు చర్లపల్లి రాజు గౌడ్, చర్లపల్లి రాజయ్య, గోపుగోని రాజయ్య, గోపగోని శంకర్,చర్లపల్లి అశోక్, మూల రవి,పూదరి మధు , అగ్గి రమేష్ చెర్లపల్లి సుమన్, చర్లపల్లి మని కంఠ, చర్లపల్లి అభినవ్. పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ప్రజా భద్రత పోలీస్ బాధ్యత కార్యక్రమం

గండీడ్ ఆగస్టు 18 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐ పీ ఎస్ గారి ఆదేశాల మేరకు మహ్మదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని "విశ్వభారతి జూనియర్ కళాశాల గండీడ్ గ్రామంలో "ప్రజాభద్రత%-%పోలీసు బాధ్యత" కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి సురక్ష పోలీసు కళా బృందం పాటలతో,మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం, మరియు షిటీమ్ సభ్యులు మాటలతో విద్యార్థులకు వివిధ సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. స్కూళ్ళు కాలేజీలు గ్రామాలు, పట్టణాలు, మారుమూల ప్రాంతాలలోని ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, చట్టాలపై అవగాహన కల్పించడం, నేరాల నివారణకు ప్రజలను చైతన్యవంతం చేయడం వంటి అంశాలపై వివరంగా వెల్లడించారు."పోలీసుల ఉనికి మీ భద్రత కోసం" చట్టపరంగా జీవించే వారు భయపడాల్సిన అవసరం లేదు.""కలసి మెలసి ఉండాల్సిన చోట వర్గాలుగా విడిపోయి గొడవలు పెట్టడం సమాజ అభివృద్ధికి ఆటంకం."అలాంటి అసాంఘిక శక్తులను కట్టడి చేయడంలో పోలీసులు అహర్నిశలు పనిచేస్తూనే ఉన్నారు."కేసుల్లో ఇరుక్కుంటే ఉద్యోగాలు, పాస్‌పోర్ట్, విదేశీ అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది."అలాంటి వారికి ఇంటా బయట కనీస మర్యాదలు విలువలు లేకుండా పోతాయి."మహిళలు బాలికల పట్ల గౌరవం తప్పనిసరి %-% వేధింపులపై శిక్షలు తీవ్రంగా ఉంటాయి."ముఖ్యంగా బాలికలు చదువుకునే వయసులో ప్రేమలు పెళ్ళిళ్ళు అని మోహ వ్యామోహాలకు లోనై చిన్న చిన్న చిన్న ఆకర్షణలకు గురై విలువైన జీవితాన్ని, భవిష్యత్తును పాడుచేసుకోవద్దని అన్నారు. మహిళలు విధ్యారినులపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే షిటీమ్ కొండంత అండగా ఉంటుంది.సమాచారం ఇచ్చి సహాయం పొందండి అన్నారు. బాధిత బాలికలకు మహిళలకు భరోసా, సఖీ సెంటర్ల ద్వారా మానసిక స్థైర్యాన్ని కల్పిస్తున్నాము."సైబర్ మోసాలకు లొంగకండి, ఆశలకు బలి కాకండి." ఒకవేళ సైబర్ మోసానికి గురై నష్టపోయినప్పుడు సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 సంప్రదించి సహాయం పొందండి అన్నారు.'యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి. వారికి పెద్దలు ఆదర్శంగా ఉండి మహబూబ్ నగర్ జిల్లాను నేర రహిత జిల్లాగా మార్చాలన్న జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానికి %శ్రూ% గారిసంకల్పాన్ని వివరించారు. ప్రజలతో పోలీసుల భాగస్వామ్యం ద్వారా సమాజ శాంతి భద్రతలు మెరుగుపడతాయని, సమస్యలు ఉన్నచో నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు మహ్మదాబాద్ పోలీస్ స్టేషన్ సిబ్బందిసురక్ష పోలీసు కళాబృందం షిటీమ్ మరియు మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సభ్యులు పాల్గొన్నారు.పి.ఆర్.ఓ. యస్.పి కార్యాలయముతేది:18.08.3025





# ఘోర రోడ్డు ప్రమాదం

ప్రజా గొంతుక న్యూస్ మధిర ప్రతినిధి /ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధిలోగల సిరిపురం గ్రామానికి చెందిన కనకపుడి నరసింహారావు ( 55) తన కూతురు నాగమణితో సిరిపురం నుండి మధిర వెళ్తుండగా స్థానిక కృష్ణాపురం చందన డెవలపర్స్ ఫ్లాట్స్ దగ్గర మధిర నుండి వైరా వైపు వెళ్తున్న కారు ఢీకొని నరసింహారావు అక్కడికక్కడే మృతి చెందారు. తన కూతురు నాగమణికి కాళ్లు చేతులు విరగడంతో 108 సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.





# ఘనంగా శ్రావణమాసం చిన్న జాతర

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవేచర్ల పరిధిలోని ఏకశిలా పర్వతంగ పేరుగాంచిన శ్రీ పాంబండ పుణ్యక్షేత్రం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసంను పురస్కరించుకొని చిన్న జాతరను దేవాలయ కార్యనిర్వాహణ అధికారి బాలనర్సయ్య,దేవాలయ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నియమ నిబంధనలను పాటిస్తూ భక్తులు శ్రావణమాసాన్ని నెల రోజులపాటు ఒక్కపొద్దులతో ఉంటూ స్వామివారిని దాన్నిస్తూ నిత్య పూజలు చేయడం జరుగుతుందని తెలిపారు. శ్రావణమాసం చివరి సోమవారం నాడు భక్తులు బండ్లతో ఊరేగింపు చేసి స్వామివారి ఆలయం చుట్టూ ప్రదర్శనలు చేయడము జరిగిందని తెలిపారు.భక్తులు ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకొని స్వామివారిని దర్శించుకోవడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యవర్గ బృందం,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.







# శ్రీ శ్రీశ్రీలలితపోచమ్మదేవాలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

శేరిలింగంపల్లి ప్రతినిది, ఆగస్ట్ 18 (ప్రజాగొంతుక) : తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఏంఐజి కాలనీలో శ్రీ శ్రీ శ్రీ లలిత పోచమ్మ దేవాలయంలో బోనాల ఉత్సవాలను మాజీ కౌన్సిలర్ శ్రీ మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి లు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు తీసుకెలుతున్నారని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, ఆదర్శ్ రెడ్డి, సత్యనారాయణ, కొండల్ రెడ్డి, మిరియాల ప్రీతమ్, సంపత్, రాకేష్ రెడ్డి, పవన్ గౌడ్ మరియు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలను పరిష్కరించేందుకు కృషి : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, ఆగస్ట్ 18 (ప్రజాగొంతుక) : ప్రజల సమస్యలు పరిష్కరించి వారికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం చందానగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీ వాసులతో కలిసి అవుట్ లెట్ సమస్యను జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఔట్ లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే చూపుతామని, ఔట్ లెట్ సరిగ్గా లేకపోవడం వలన, కుంచించుకుపోవడం తో కాలనీ లో మురుగు సమస్య తీవ్రమైంది అన్నారు. కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన తెలిపారు. శాశ్వత పరిష్కారంగా ఔట్ లెట్ సమస్యను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డీజీఎం నారాయణ, మేనేజర్లు సునీత, శిరీష వర్క్ ఇన్స్పెక్టర్ కిష్టప్ప నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి వాలీ బాల్ టోర్నమెంట్ లో కనగర్తి విద్యార్థులు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం నేటి నుండి హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం వేదికగా ప్రారంభం కాబోతున్న రాష్ట్ర స్థాయి వాలీ బాల్ పోటీలలో దాసరి పద్మ హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కనగర్తి జే విద్యార్థులు ఇద్దరు పాల్గొంటున్నారని ఓదెల ఎం ఈ ఓ వై. రమేష్ పత్రికా ప్రకటనలో తెలిపారు. 16 వ తేదీన జెడ్పిహెచ్ఎస్ జ్యోతి నగర్ ఎన్టిపిసి లో జరిగిన జిల్లాస్థాయి సెలక్షన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను పెద్దపల్లి జిల్లా నుండి 8 మంది బాలురు ,8 మంది బాలికలను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతున్నట్లు పెద్దపల్లి జిల్లా సఎస్ ఎఫ్ జి సెక్రటరీ కనుకుంట్ల లక్ష్మణ్ తెలిపారు. వీరిలో కనగర్తి పాఠశాలకు చెందిన రాయిళ్ళ బాలరాజు, ఒళ్లే అక్షయ్ కార్తి ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి లో పాల్గొనబోతున్న తమ పాఠశాల విద్యార్థులకు ఎంఈఓ రమేష్ ,పాఠశాల అధ్యాపక బృందం, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.






# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి....

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్ట్ 18 (ప్రజాగొంతుక) : గోల్కొండ చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మియాపూర్ ఆల్విన్ కాలనీ పాపన్న చౌరస్తాలోని సర్దార్ సర్వాయి పాపన్న కాంస్య విగ్రహానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, గౌడ సంఘం సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మూడున్నర శతాబ్దాల క్రితమే సబ్బండ వర్గాలు ఏకం చేసిన విప్లవ వీరుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. సబ్బండ వర్గాలకు రాజ్యాధికారం కావాలని పోరాడిన యోధుడు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. రాజకీయ, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ప్రతి ఒక్కరు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అడుగు జాడల్లోనే నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దొంతి లక్ష్మీ నారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ గౌడ్, యూత్ కమిటీ అధ్యక్షుడు బాలింగ్ గౌతమ్ గౌడ్,నాయకులు కరుణాకర్ గౌడ్, ఓం ప్రకాష్ గౌడ్, నాగేశ్వర్ గౌడ్, సురేష్ గౌడ్, రాములు గౌడ్, యాదగిరి గౌడ్, దాత్రి నాథ్ గౌడ్, వెంకటేష్ గౌడ్ అనిల్ కుమార్ గౌడ్, మురళి, ఏకాంత్ గౌడ్, చింత కింది రవీందర్, శ్రీనివాస్ గౌడ్, సతీష్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, విద్య కల్పన,సత్తార్ శిరీష తదితరులు పాల్గొన్నారు






# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై యుగంధర్ గౌడ్ వలిగొండ ఆగస్టు 18 ప్రజా గొంతుక ప్రతినిధి రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వలన ప్రమాదాలకు గురి అయ్యే అవకాశాలు ఉన్నందున ప్రజలు ఎవరు కూడా మూసి పరివాహక ప్రాంతాల వైపు దరిదాపులకు.వెళ్లవద్దని వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపారు ఎవరు కూడా చేపలు పట్టడానికి వెళ్లవద్దని సూచించారు ఏమైనా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నట్లయితే వెంటనే సమాచారం అందించాలని ఆయన కోరారు




# ఘనంగా శ్రీ గణపతి నాగదేవతల విగ్రహా ప్రతిష్ట వేడుకలు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:18:: మద్దూరు న్యూస్::మద్దూరు గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీ గణపతి, నాగదేవతల విగ్రహా ప్రతిష్ఠ అత్యంత భక్తి శ్రద్దలతో, సోమవారం నాడు, కంటా రెడ్డి పద్మా రెడ్డి ల కుమారుడు, మధుసుదన్ రెడ్డి సహకారంతో వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు పానుగంటి తిరుపతయ్య, మరియు పార్నింది ఆంజనేయ శర్మ, ముఖేష్ ల ఆధ్వర్యంలో గణపతి హెూమాలు, వాస్తు హెూమం, చండీ హెూమం, తదితర హెూమాలు సంప్రదాయబద్ధంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజలు కొనసాగాయి. హెూమాలు పూజల అనంతరం ఆలయంలో మధుసూదన్ రెడ్డి విగ్రహాలను ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులు యజ్ఞంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# బంజార సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక తీజ్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:బంజార సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన తీజ్ వేడుకలను సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 16వ వార్డు తిరుమలనగర్ బేచిరాగ్ మాదారం ముత్యాలమ్మ ఆలయం వద్ద గిరిజనులు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడారు.ంకనునురుగవుతున్న బంజార సంస్కృతి సాంప్రదాయాలకు జీవం పోసేలా తొమ్మిదిరోజుల పాటు యువతులు ఎంతో పవిత్రంగా తీజ్ ఉత్సవాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ నెల 9న ప్రారంభమైన తీజ్ వేడుకలు సోమవారం 9వ రోజు బంజార యువతులు, మహిళలు పెద్ద ఎత్తున గోదుమ బుట్టలను నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా ఆడుతూ పాడుతూ సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్దకు చేరుకొని నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లూనావత్ పాండు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారావత్ వీరన్న నాయక్, జిల్లా అధ్యక్షులు గుగులోతు నాగు నాయక్, ప్లీజ్ ఉత్సవ కమిటీ కన్వీనర్ జాటోతు రాజేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు బంజారా నాయకులు పాల్గొన్నారు.

# ఆగస్టు 21 లోపు భవిత కేంద్రాలలో ఫిజియో థెరపిస్టు సేవలు... జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఆగస్టు 21 లోపు భవిత కేంద్రాలలో ఫిజియో థెరపిస్టు సేవలు అందించేందుకు దరఖాస్తుల ఆహ్వానం ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి సోమవారం ఒక ప్రకటనలో కోరారు.అంతర్గాం, ఎలిగేడు, జూలపల్లి , ఓదెల, పెద్దపల్లి రామగిరి, రామగుండం ,శ్రీరాంపూర్ ,సుల్తానాబాద్ మండల భవిత కేంద్రాలలో విద్యార్థులకు ఫిజియోథెరపీ సేవలు అందించేందుకు ఆసక్తి, అర్హత గల ఫిజియోథెరపీస్టు నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఫిజియోథెరపీ డిగ్రీ (బిపీటీ)/ఎంపీటీ విద్యార్హత ఉన్న స్థానికులు అర్హులు అవుతారని, క్యాంపు 1:00 కి వెయ్యి రూపాయలు చొప్పున నిర్వహించే విధంగా అవర్స్ బేస్ గా పని చేయాల్సి ఉంటుందని, ఆసక్తిగల అభ్యర్థులు ఆగస్టు 21 లోపు తమ దరఖాస్తులను సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రూమ్ నెంబర్ 320 లో ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని, మరిన్ని వివరాలకు సమన్వయకర్త 9502746161 నెంబర్ నందు సంప్రదించాలని విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆగస్టు 22 లోపు వసతి గృహాల ఆహార పదార్థాల సరఫరాకు టెండర్ల ఆహ్వానం....

జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఆగస్టు 22, సాయంత్రం 5 గంటల లోపు పెద్దపెల్లి జిల్లాలోని వివిధ శాఖల ఆధ్వర్యంలో పనిచేస్తున్న అన్ని సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అవసరమైన ఆహార పదార్థాల సరఫరా కోసం టెండర్లు దాఖలు చేయాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు.2025-26 విద్యా సంవత్సరానికి అవసరమైన కిరాణా సరుకులు కూరగాయలు పండ్లు స్కిన్లెస్ చికెన్ మటన్ క్యాటరింగ్ సేవలు చేయుటకు ఆసక్తి గల వ్యక్తులు నుండి సీల్డ్ రిటెండర్లు ఆహ్వానిస్తున్నామని, ఆసక్తి గలవారు ఆగస్టు 22 లోపు తమ టెండర్లు దాఖలు చేయాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# ప్రభుత్వ భూమిని కాపాడాలి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం సోమవారం రోజున బచ్చన్నపేట మండల స్థానిక తహసీల్దార్ రామాంజనేయులు కి ఇండ్లస్థలాల ప్రభుత్వ భూమిని కాపాడాలని సిపిఎం పార్టీ తరుపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ కేసిరెడ్డిపల్లి గ్రామంలో గత కొన్నిసంవత్సరాల క్రితం సర్వే నంబర్లు390. 391 ప్రభుత్వం ఇండ్ల స్థలాల కొరకు కొనుగోలు చేసి ఇండ్లులేని నీరు పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించిందని అందులో కొంతమంది ఇండ్లు కట్టుకోగా మిగతా భూమిని కొంతమంది ఇళ్ల స్థలాలను అక్రమంగా ఆక్రమించుకొని లక్షల రూపాయలకు అమ్ముకోవడం జరుగుతుందని అన్నారు ఇట్టి ప్రభుత్వ భూమిని ప్రభుత్వ అధికారులు వెంటనే విచారణ చేపట్టి అట్టి భూమిని కాపాడి అర్హులైన ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించాలని కోరారు లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు బైరగోని బలరాములు ఎడబోయిన రవీందర్ రెడ్డి రామగళ్ల అశోక్ ఇంజ ఎల్లయ్య రాళ్ల బండి కనుక చారి తదితరులు పాల్గొన్నారు

# గ్రిజనాలు జీవన చిత్రాల

## ఫొటోగ్రఫీలో శంకర్ జాతీయ అంతర్జాతీయ బహుమతులు





## 50కీ పైగా అవార్డులు

అడవితోనే జీవనం, ప్రత్యేకమైన వస్త్రధారణ, అటవీ సంపద, పోడు వ్యవసాయం జీవనాధారంగా మానవ జాతికి అనవాళ్లుగా ఆదివాసీలు, గిరిజనులు జీవనం సాగి స్తున్నారు. అమాయకత్వమే వారి అభరణం.. మూగ జీవా లు వారి నేస్తాలుగా ఇంకా అనేక ప్రాంతాల్లో విద్య, వైద్యం, తాగునీరు, రోడ్ల వంటి మౌలిక సదుపాయాలు లేక జీవనం సాగిస్తున్నారు. అడవుల్లో వాగులు, కొండలు, పచ్చని ప్రకృతి ఒడిలో సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను వీడకుం డా జీవనం సాగిస్తున్న ఆదివాసీ గిరిజనుల బతుకు చిత్రా లను తన కెమెరాలో బంధించిన మహబూబాబాద్ జిల్లా చెందిన జాతీయ ఫొటోగ్రాఫర్ శంకర్ ఆంధ్రప్రదేశ్ బహుమతి, ప్రత్యేక కథనం..

గిరిజనుల చిత్రాలుదేశంలోని వివిధ ప్రాం తాల్లో ఆదివాసీ, గిరిజను ల జీవన శైలిని, వారి బతు కు చిత్రాలను కెమెరాలో బంధిస్తూ ఫొటోగ్ర ఫీ రంగంలో శంకర్ జాతీయ స్థాయి లో ఎన్నో అవా ర్డులను అందుకు న్నారు. మహబూబాబాద్ జిల్లా ఫొటోస్టూడియోతో ఛాయాచిత్ర రంగంలో అడుగుపెట్టిన ఎరబోయిన శంకర్ జాతీయ %ం% అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు పొందడం జరిగిందిమొగిలిచర్ల గ్రామానికి చెందిన 2013 సంవత్సరంలో పిల్లి సతీష్ ఫోటోగ్రాఫిక్ కి ఆకర్షితుడే వారి దగ్గర చేరడం జరిగింది 2019లో జనవరి 11లో ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ హాట్ ఫోటోగ్రాఫర్ పట్టాన్ హుస్సేన్ ఖాన్ లంబాడి జీవన జీవన విధానంపై వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది వారి యొక్క ఫోటోలకు ఆకర్షితులై ఆర్ట్ ఫోటోగ్రాఫర్లు కొనసాగడం జరుగుతుంది అనేక రాష్ట్రాలు పర్యటిస్తూ ఆయా రాష్ట్రాల యొక్క గిరిజనుల జీవన విధానంపై తన కెమెరాలో బంధిస్తున్నడు





